RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 177 వెల - రూ 5:00
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

శుక్రవారం 28, అక్టోబర్ 2022



ముగిసిన చార్‌ధామ్ యాత్ర 2లో



సిఎం కెసిఆర్ కొత్త డ్రామాకు తెరలేపారు 2లో

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

# మోడీ పాలనలో పెరిగిన నిరుద్యోగం

- బిజెపి, టిఆర్ఎస్ రెండూ ఒకటే
- అధికారంలోకి రాగానే రైతు సమస్యలు పరిష్కరిస్తాం
- కౌలు రైతులనూ ఆదుకుంటామని హామీ
- యాత్రలో భాగంగా సభలో మాట్లాడిన రాహుల్



మహబూబ్‌నగర్,అక్టోబర్27(ప్రజామంటలు): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణలో రెండో రోజు కొనసాగుతుంది. ఈ యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలు, కౌలు రైతులతో రాహుల్ గాంధీ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్ ను రద్దు చేస్తామన్నారు. రైతుల కోసం ప్రకటించిన వరంగల్ డిక్లరేషన్ ను అమలు చేస్తామన్నారు. అలాగే కౌలు రైతులను ఆదుకుంటామని రాహుల్ గాంధీ భరోసానిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు సంఘీభావం తెలుపుతూ ఆయనతో పాటు ముందుకు సాగుతున్నారు. హింస, ద్వేషం రూపుమాపడమే లక్ష్యంగా పాదయాత్ర సాగుతోందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కేసీఆర్ సర్కారుపై తీవ్ర విమర్శలు చేశారు. 'టీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒకటే, పార్లమెంట్‌లో బీజేపీ సర్కార్ బిల్లులకు టీఆర్ఎస్ మద్దతు ఇచ్చింది. రైతు వ్యతిరేక చట్టాలకు టీఆర్ఎస్ మద్దతు ఇచ్చింది. బీజేపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాలు అప్రజాస్వామికంగా పనిచేస్తున్నాయి. ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ రెండు పార్టీలు..రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నాయి. మియాపూర్‌లో కేసీఆర్ ప్రభుత్వం భూ స్కామ్‌కు పాల్పడింది. కాళేశ్వరంలో పెద్దఎత్తున కుంభకోణం జరిగింది. తెలంగాణలో రోజురోజుకు నిరుద్యోగ సమస్య పెరుగుతోందని వ్యాఖ్యానించారు. టీఆర్ఎస్, బీజేపీ పార్టీలు నాణెళినికి బొమ్మ బొరుసు లాంటివని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజకీయాలను ధన ప్రమేయం చేశాయని ఆయన వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నారాయణపేట్ జిల్లాలోని మక్తల్ నుంచి మరికల్ వరకు కొనసాగింది. ఈ యాత్రలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలించారు. ఈ సందర్భంగా మిగతా... 2లో



## టిఆర్ఎస్ 8ఏళ్ల పాలనపై బిజెపి ఛార్జ్‌షీట్

- ఫామ్‌హౌజ్ డ్రామాలో ఫెయిలయిన టిఆర్ఎస్
- టిఆర్ఎస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట
- ఈ వ్యవహారంపై ఇసికి ఫిర్యాదు చేస్తాం..కోర్టును ఆశ్రయిస్తాం
- సిపి, సిఎం కాల్ లిస్ట్ బయట పెడితే నిజాలు తెలుస్తాయి
- డ్రామాతో సంబంధం లేకుంటే కెసిఆర్ యాదాద్రికి రావాలి
- మునుగోడులో మీడియా సమావేశంలో బండి సంజయ్ వెల్లడి

నల్లగొండ,అక్టోబర్27(ప్రజామంటలు): టీఆర్ఎస్ గత 8ఏళ్ల పాలనలో జరిగిన తప్పిదాలు, అక్రమాలను వివరిస్తూ ఛార్జ్‌షీట్ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ విడుదల చేశారు. మునుగోడు ఉప ఎన్నికలో గెలవడానికి కేసీఆర్ అండ్ టీం ఆడిన డ్రామా ఫెయిల్ అయిందన్నారు. కేసీఆర్ స్క్రిప్ట్ రాసింది వేరే.. నిన్న లొకేషన్ లో జరిగింది వేరే. ఎమ్మెల్యేలను సరిగ్గా ప్రిపేర్ చేయించలేదనుకుంట అని వ్యాఖ్యానిం చారు. ఎమ్మెల్యేల స్టేట్‌మెంట్ రికార్డు చేయకుండా పోలీసులు నేరుగా ప్రగతి భవన్ కు ఎలా పంపారు ? ఎందుకు పంపారు ? ఇదంతా జరిగాక భయపడ్డ ఎమ్మెల్యేలు ఏం మాట్లాడలేదు. బహుశా వాళ్లు నిన్న అర్ధరాత్రి ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి రిహార్సల్స్ చేసి ఉంటారు. ఏం మాట్లాడాలో కోచింగ్ తీసుకొని ఉంటరు. ఇయ్యాలో రేపో వాళ్లతో ప్రెస్ మీట్ పెట్టించి అబద్ధమాడిస్తరు అని చెప్పారు. మునుగోడు క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. టీఆర్ఎస్ చేస్తున్న దిగజారుడు రాజకీయాలపై ఈసీకి ఫిర్యాదు చేస్తామన్నారు. కోర్టును కూడా ఆశ్రయిస్తామని సంజయ్ స్పష్టం చేశారు. నేను రేపు ఉదయం 9 గంటలకు యాదగిరిగుట్ట లక్ష్మీ నర్సింహస్వామి గుడికి వెళ్తున్నాను. ఎమ్మెల్యేల హైడ్రామాతో సంబంధం లేదనుకుంటే గుట్టకు వచ్చి సీఎం కేసీఆర్ ప్రమాణం చేసి చెప్పాలి. మిగతా... 2లో

## మొయినాబాద్ ఘటనపై విచారణకు సిద్ధం కావాలి

- సిబిఐ లేదా సుప్రీం జడ్జితో విచారణ జరగాలి
- ప్రగతిభవన్ నుంచే డ్రామా నడిపించారు
- నలుగురు ఎమ్మెల్యేలను కొనాల్సిన ఖర్మ బిజెపికి లేదు
- ఈ వ్యవహారంలో కెసిఆర్‌పైనే తొలి కేసు నమోదు చేయాలి
- టిఆర్ఎస్ తీరును ఎండగట్టిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,అక్టోబర్27(ప్రజామంటలు): మొయినాబాద్ ఫాం హౌస్ ఘటనకు తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మధ్యవర్తుల ద్వారా నలుగురు ఎమ్మెల్యేలను బీజేపీ ప్రలోభాలకు గురి చేసిందని వస్తున్న ఆరోపణలపై టీఆర్ఎస్ విచారణకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. టీఆర్ఎస్ కు చిత్తశుద్ధి ఉంటే సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జీతోనైనా లేదా సీబీఐతో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఫాం హౌస్‌కు వెళ్లకముందే టీఆర్ఎస్ సోషల్ మీడియాలో బీజేపీకి వ్యతిరేకంగా పోస్టులు పెట్టాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. ఫాంహౌస్‌లో ఎంత డబ్బు దొరికిందో పోలీసులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. మిగతా... 2లో



## ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకుంటాం

- పాక్‌ను హెచ్చరించిన రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ,అక్టోబర్27(ప్రజామంటలు): పాక్ ఆక్రమిత కాశ్మీర్ విషయంలో రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాక్?కు గట్టి హెచ్చరికలు పంపారు. పీఓకేలో అనేక అరాచకాలు జరుగుతున్నాయని..వీటిపై పాక్ తీవ్ర పరిణామాలు ఎదుర్కొక తప్పదని హెచ్చరించారు. అంతేకాదు..త్వరలోనే పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకుంటామని రాజ్ నాథ్ సింగ్ వెల్లడించారు. 75వ ఇన్ ఫాంట్రీ డే కార్యక్రమంలో భాగంగా శ్రీనగర్‌లో నిర్వహించిన మిగతా... 2లో



## చైనాలో మళ్లీ పెరుగుతున్న కొత్త కరోనా కేసులు

- వరుసగా మూడోరోజు వేయి కేసులు నమోదు
- ఆంక్షలను కఠినం చేసిన డ్రాగన్ దేశం

బీజింగ్,అక్టోబర్27(ప్రజామంటలు):చైనాలో గురువారం వరుసగా మూడో రోజున కూడా 1000కి పైగా కొత్త కేసులు వెలుగుచూశాయి. మధ్య చైనాలోని వూహాన్ నగరం నుంచి వాయవ్యంలోని షినింగ్ నగరం వరకు కొవిడ్ ఆంక్షలను రెట్టింపు చేశారు. అక్కడ కోట్లాది మంది ప్రజలు ఇప్పుడు దిగులుగా ఉన్నారు. చైనాలో కరోనావైరస్ కేసులు కాస్త తక్కువగానే ఉన్నప్పటికీ అక్కడ మిగతా... 2లో

## కొనుగోళ్ల వ్యవహారం మాట్లాడకండి

- పార్టీ శ్రేణులకు కెటిఆర్ హెచ్చరిక



హైదరాబాద్,అక్టోబర్27(ప్రజామంటలు): టీఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలకు డబ్బు ఎరవేసి కొనుగోలు చేసేందుకు బీజేపీ చేసిన కుటిల ప్రయత్నం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ నేపథ్యంలో తెలంగాణ మంత్రి కేటీఆర్.. పార్టీ శ్రేణులను ఉద్దేశించి ట్విట్టర్‌లో ఒక ట్వీట్ చేశారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసు దర్యాప్తు ప్రాథమిక దశలో ఉన్నందున.. టీఆర్ఎస్ పార్టీ నాయకులు మీడియా ముందు ఎలాంటి వ్యాఖ్యానాలు చేయవద్దని ఆ ట్వీట్‌లో విజ్ఞప్తి చేశారు. అడ్డంగా దొరికిన దొంగలు నోటికొచ్చినట్టు మొరుగుతూనే ఉంటారని, వాటిని పార్టీ శ్రేణులు ఏమాత్రం పట్టించుకోవాల్సిన అవసరం లేదని మంత్రి కేటీఆర్ సూచించారు.

## జోడో యాత్ర ద్వారా ప్రజల సమస్యలపై ఫోకస్

- అన్ని వర్గాల నుంచి సమాచార సేకరణ
- రేపటి కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిష్కరించేలా చర్యలు

. రాహుల్ పాదయాత్రపై ఎంపి ఉత్తమ్ వ్యాఖ్యలు

మహబూబ్‌నగర్,అక్టోబర్27(ప్రజామంటలు)): రాహుల్ గాంధీ ఒక రాజకీయ నాయకుడే కాదు గొప్ప మానవతావాది అని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతిరోజు వివిధ వర్గాల సమస్యలు తెలుసుకొని మిగతా... 2లో





## ప్రజానాడి






## ఫామ్‌హౌజ్ వ్యవహారంపై హైకోర్టుకు బిజెపి

సిబిఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణకు వినతి

హైదరాబాద్,అక్టోబర్27(ప్రజామంటలు): మొయినాబాద్ ఫామ్ హౌస్ వ్యవహారంపై బీజేపీ హైకోర్టు ను ఆశ్రయించింది. బీజేపీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పార్టీ ప్రతిష్ట మిగతా... 2లో

## ఎమ్మెల్యేల కొనుగోళ్లపై భగ్గుమన్న టిఆర్ఎస్

- రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనల హోరు
- మోడీ, బిజెపి దిష్టిబొమ్మలను దగ్ధం చేసిన కార్యకర్తలు
- టిఆర్ఎస్ జోలికి వస్తే ..ఖబర్దార్ అంటూ హెచ్చరికలు

హైదరాబాద్,అక్టోబర్27(ప్రజామంటలు): టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై టీఆర్ఎస్ నిరసనలతో హోరెత్తించింది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు బీజేపీ, ప్రధాని మోదీ దిష్టి బొమ్మలను దహనం చేశారు.పలు జిల్లాల్లో కార్యకర్తలు, నేతలు నిరసనలు చేపట్టారు. బిజెపి వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. మోడీ తీరును ఎండగడుతూ విమర్శలు చేశారు. మునుగోడు నియోజకవర్గంలోని చండూరులో ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, బాల్క సుమన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బీజేపీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం కేంద్రంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ట్రాప్ చేసేందుకు కుట్ర పన్నిన సంఘటనకు వ్యతిరేకంగా నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను పార్టీ నాయకులు దగ్ధం చేశారు. అనంతరం తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా టీఆర్ఎస్ మిగతా... 2లో

# సీఎం కెసిఆర్ కొత్త డ్రామాకు తెరలేపారు

**ఎమ్మెల్యేలను కొనే సంస్కృతికి కెసిఆర్ ఆద్యుడు**

**మునుగోడు ఓటమి భయంతో జిమ్మిక్కులు**

**హుజూరాబాద్‌లోనూ ఇలాగే డ్రామాలు ఆడారు**

**కెసిఆర్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్**

**నల్లగొండ,అక్టోబర్27:** టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బీజేపీ కొనుక్కుంటోందని అంటూ సీఎం కేసీఆర్ కొత్త నాటకానికి తెరలేపారని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపించారు. అసలు రాజకీయ నాయకులను కొనుగోలు చేసే సంస్కృతిని తీసుకువచ్చింది కేసీఆరేనని ఆయన విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు లేకుండా చేసింది ఆ పెద్ద మనిషే అంటూ కేసీఆర్ పై ఈటల నిప్పులు చెరిగారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత కాంగ్రెస్ పార్టీకి చెందిన 12 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను డబ్బులు పెట్టి కొన్నారని ఆయన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌ను నిండా ముంచేశారని మండిపడ్డారు. తెలంగాణలో 20 ఏళ్లు పాలించిన తెలుగుదేశం పార్టీని కూడా.. కనుమరుగు లేకుండా చేసింది కేసీఆరేనని ఈటల ఆరోపించారు. కేసీఆర్, పీకేలు కలిస్తే ప్రజలను గోల్ మాల్ చేస్తారని ముందుగానే అనుకున్నామని.. అనుకున్నట్లే జరుగుతోందని ఆయన చెప్పుకొచ్చారు.



హుజురాబాద్ ఉపఎన్నిక సమయంలో తనను ఓడించేందుకు కుట్ర రాజకీయాలు చేశారని ఈటల గుర్తు చేశారు. అక్కడి ప్రజలకు మద్యం పోయించారని.. దళితబంధు పేరుతో ఒక్కో కుటుంబానికి 10 లక్షలు చొప్పున పంచిపెట్టారని అన్నారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా హుజురాబాద్ ప్రజలు ధర్మాన్నే గెలిపించారని ఈటల తెలిపారు. ప్రజల కోసం పోరాడే సీపీఐ, సీపీఎం పార్టీల గొంతు నొక్కేశారని ఆరోపించారు. హుజురాబాద్ లో చేసినట్లు.. ఇప్పుడు మునుగోడులో కూడా కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. కేసీఆర్ ఎన్ని ప్రయత్నాలు చేసినా.. మునుగోడు ప్రజలు ధర్మాన్నే గెలిపిస్తారని ఈటల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికతో కెసిఆర్‌కు గుణపాఠం చెబుతారని అన్నారు.

ఇదిలావుంటే రాష్ట్రంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులను తెరిచి గౌడన్నల పొట్టగొట్టారని మునుగోడు ఉప ఎన్నిక బీజేపీ స్టీరింగ్ కమిటీ చైర్మన్ వివేక్ వెంకటస్వామి కేసీఆర్ పై విరుచుకుపడ్డారు. బీజేపీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ లో జరిగిన గౌడ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని గౌడన్నలకు టీఆర్ఎస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ప్రమాదవశాత్తు ఎందరో గౌడ కార్మికులు తాటి చెట్లపై నుంచి జారిపడి ప్రాణాలు కోల్పోతున్నారని, చాలా మంది అంగవైకల్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చి ఎనిమిదేళ్లు దాటుతున్నా.. ఇప్పటికీ గౌడ కార్మికులకు ఇన్సూరెన్స్ కార్డులు ఇవ్వలేదని మండిపడ్డారు.గౌడ కార్మికులకు మోపెడ్ లు, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కేసీఆర్ అవినీతి, అహంకార పాలనకు మునుగోడులో రాజగోపాల్ రెడ్డి విజయంతో చెక్ పెట్టాలని రాష్ట్ర ప్రజలను కోరారు. బీజేపీ పాలనలో గౌడ కార్మికులను అన్ని విధాలా ఆదుకుంటామని వివేక్ హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యేల కొనుగోళ్లపై

# భగ్గుమన్న టీఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

శ్రేణులు నిరసనలు తెలిపారు. జిల్లా కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపి ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఖమ్మంలోని ఎల్కనూరులో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను టీఆర్ఎస్ నాయకులు కాల్చివేశారు. ఆసీఫాబాద్ జిల్లా కేంద్రంలో



జడ్పీ చైర్ పర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, ఆత్రం సక్కు ఆధ్వర్యంలో పీఎం నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోడీని ఎదిరించే దమ్ము ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మాత్రమే ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం డి నాగారం గ్రామంలో స్థానిక టీఆర్ఎస్ నేతలతో కలిసి బీజేపీ దిష్టిబొమ్మను మంత్రి దహనం చేశారు. అధికారపార్టీకి చెందిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలుకు కుట్రలు పన్నిన బీజేపీ నాయకుల వ్యవహారాన్ని వ్యతిరేకిస్తూ మెదక్ జిల్లాలో నిరసనలు వెల్లువెత్తాయి. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పిలుపు మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో అధికార పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేల కొనుగోళ్లకు బీజేపీ ప్రభుత్వం తెర తీసిందని విమర్శించారు. ప్రశాంతంగా నడుస్తున్న సర్కారును పడగొట్టాలని కుట్ర చేశారని, అందులో భాగంగానే ఒక్కో ఎమ్మెల్యేను రూ.100 కోట్లతో కొనాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు చంద్రబాబు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనాలని రేవంత్ రెడ్డి ద్వారా కుట్రలు చేసి దొరికిపోయారని, ఇప్పుడు బీజేపి నేతలు అదే చేయబోయి భంగపడ్డారని ఆరోపించారు. అదాని, అంబానీలకు దేశాన్ని తాకట్టుపెట్టగా వచ్చిన సొమ్ముతో ఎమ్మెల్యేలను కొనుగోలుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో ప్రశ్నించే గొంతుకులను అణగదొక్కేందుకు కేంద్ర ప్రభుత్వం ఇలాంటి కుట్రలు చేస్తున్నదని, సీఎం కేసీఆర్ ముందు బీజేపీ కుప్పిగంతులు సాగవని హెచ్చరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం టీఆర్ఎస్ దే అన్నారు. ఈ నిరసన కార్యక్రమం లో పట్టణ కార్యదర్శి గడ్డమీద కృష్ణ గౌడ్,మున్సిపల్ కౌన్సిలర్లు ఆర్ కే శ్రీనివాస్, సమియొద్దీన్ కిషోర్, జయరాజ్,నాయకులు రాగి అశోక్,ప్రభు రెడ్డి, శ్రీధర్ యాదవ్, మధుసూదన్ రావు, దుర్గాప్రసాద్, ప్రవీణ్ గౌడ్, అరవింద్ గౌడ్, మంగ. రమేష్ గౌడ్, మధు,శంకర్, ఆడవయ్య, ఉమర్, జుబేర్,బానీ, మహమ్మద్, నగేష్, బాలరాజు,పెరికె. కిషన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు పర్వంలోకి స్వామిజీలను దింపడం సిగ్గు చేటని, ఇది బీజేపీ నీచ రాజకీయాలకు పరాకాష్ట అని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ఎన్నో ప్రలోభాలు పెట్టి పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బీజేపీ చేసిన కుట్రలను తెలంగాణ పోలీసులు బట్టబయలు చేశారని వెల్లడించారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో ధర్నా నిర్వహించారు. బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ.. మునుగోడు ఉపఎన్నికల్లో టీఆర్ఎస్ ను గెలిపించి బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ఆ పార్టీ అభ్యర్థిని చిత్తుగా ఓడించి తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని నిరూపించాలన్నారు. హిందుత్వ పేరుతో హిందూ మత గౌరవాలను, విశ్వాసాలను బీజేపీ మంటగలిపే ప్రయత్నాలు చేస్తుందని, దీన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని చెప్పారు. ఎవరెన్ని కుట్రలు చేసినా సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ సమాజం వాటిని తిప్పికొడుతుందని వెల్లడించారు. 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజల మనసును గెలుచుకున్నారని, మిగితా రాష్ట్రాల్లో మాదిరిగా ఇక్కడ బీజేపీ ఆకర్ష్ పని చేయదని, రానున్న రోజుల్లో కమలం పువ్వు వాడిపోవటం ఖాయమని జోస్యం చెప్పారు.



## ముగిసిన చార్‌ధామ్ యాత్ర

### మూతపడ్డ కేదార్‌నాథ్ ఆలయం

**హరిద్వార్,అక్టోబర్27(ప్రజామంటలు):** ఉత్తరాఖండ్ చార్‌ధామ్ యాత్ర ముగియడంతో గురువారం కేదార్‌నాథ్ ఆలయాన్ని మూసివేశారు. శీతాకాలంలో ఆలయం మంచులో కూరుకుపోతుంది. ఈ నేపథ్యంలో ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పూజారులు గుడి తలుపులు మూసివేశారు. ఆర్మీ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో శివయ్య పంచముఖీ దేవత విగ్రహం శ్రీ ఓంకారేశ్వరాలయం, ఉఖీమఠ్ కు తీసుకుని వచ్చారు. ఈ సమయంలో జై బోలో శంకర్ నినాదాలు చేస్తూ వేలాది మంది భక్తులు స్వామివారి వెంట నడిచారు. వచ్చే 6 నెలల పాటు ఉఖిమఠ్‌లో పూజలు నిర్వహించనున్నారు. కేదార్‌నాథ్ తో పాటు ఉత్తర కాశీలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యమునోత్రి ధామ్ ఆలయం కూడా ఇవాళ మూతపడింది. వచ్చే ఆరు నెలల వరకు ఆలయం మూసి ఉంటుంది. యమునా దేవి గుడిని మధ్యాహ్నం 12.09 గంటలకు అభిజిత్ ముహూర్తంలో సర్వన్ సిద్ధి యోగం కింద మూసివేశారు. చార్ ధామ్ లో ఒకటైన బద్రీనాథ్ ఆలయాన్ని నవంబర్ 19న మూసివేస్తారు. హిమపాతం, శీతాకాలంలో తీవ్రమైన చలి కారణంగా, ఏటా అక్టోబర్-నవంబర్ మాసాల్లో చార్ ధామ్ లు మూసివేసి తదుపరి సంవత్సరం ఏప్రిల్, మే నెలల్లో తెరుస్తారు.

.......................

## దీపావళి వేడుకల్లో రుషి సునాక్

**లండన్,అక్టోబర్27(ప్రజామంటలు):** ఇటీవల బ్రిటన్ ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టిన భారతి సంతతి వ్యక్తి రిషి సునాక్ దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. బ్రిటన్ అభివృద్ధికి తన సాయశక్తులా



చేయగల్గినంతా చేస్తానని స్పష్టం చేశారు. డౌనింగ్ స్ట్రీట్ లో జరిగిన దీపావళి సంబరాల్లో పాల్గొన్న సునాక్.. ఈ వేడుకల్లో పాల్గొనడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. దీంతో పాటు ఈ కార్యక్రమంలో దిగిన ఫొటోను ఆయన తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో షేర్ చేశారు. ఈ సందర్భంగా భవిష్యత్తుల్లో బ్రిటన్ ను అభివృద్ధి చేసేందుకు, రాజకీయాలకతీతంగా పనిచేస్తామని చెప్పారు. అందరం కలిసి కట్టుగా నిలబడి పనిచేస్తే అద్భుతమైన ఫలితాలను సాధించగలమని చెప్పారు. భవిష్యత్తు తరాలు తమ జీవితాల్లో వెలుగులు నింపుకుని, వారు భవిష్యత్తుపై ఆశాజనకంగా ఉండేటట్లు చేస్తానని స్పష్టం చేశారు.

## విద్యుత్ సర్వీస్ టైటిల్ డీడ్

# మార్పు సులభం

**ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసునేలా మార్పు**

**ప్రకటన చేసిన టీఎస్‌పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి**



**హైదరాబాద్,అక్టోబర్ 27(ప్రజామంటలు):** విద్యుత్ సర్వీస్ కనెక్షన్ల యాజమాన్య హక్కుల బదలాయింపు టైటిల్ (ట్రాన్స్‌ఫర్)ప్రక్రియను టీఎస్‌పీడీసీఎల్ సులభతరం చేసింది. ఆఫీసుకు వెళ్లకుండా వారం రోజుల్లోనే ఆన్‌లైన్‌లో ప్రక్రియను పూర్తి చేసే వెసులుబాటు కల్పించింది. ఈ విషయాన్ని టీఎస్‌పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి ఒక ప్రకటనలోవెల్లడించారు. గృహ ( కేటగిరీ -1) కనెక్షన్‌కు సంబంధించిన టైటిల్ ట్రాన్స్‌ఫర్ కోసం గుర్తింపు కార్డు, రూ.100 నాన్ జుడీషియల్ స్టాంప్ పేపర్‌పై ధ్రువీకరణ, ప్రస్తుత దరఖాస్తుదారుని పేరు మీద స్వీయ ధ్రువీకరణ లేదా రిజిస్టర్డ్ డీడ్, విల్ డీడ్ వంటి ఏదైనా యాజమాన్య హక్కు ధ్రువీకరణ పత్రం సమర్పించాలని సీఎండీ రఘుమారెడ్డి సూచించారు. గృహేతర ( కేటగిరీ-2) కనెక్షన్ కోసమైతే కంపెనీ అధికార పత్రం, ఉమ్మడి యాజమాన్యం ఉంటే రూ.10 నాన్ జుడీషియల్ స్టాంప్ పేపర్‌పై ఒప్పందం, పాత యజమాని చనిపోతే లీగల్ హెయిర్ సర్టిఫికేట్ పొందుపరచాలని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు కోసం వెబ్‌సైట్‌లో లేదా ఇంటిగ్రేటెడ్ కస్టమర్ సర్వీస్ సెంటర్లో సంప్రదించాలని సూచించారు. నిబంధనల పేరుతో ఇబ్బందులకు గురిచేయొద్దని, దరఖాస్తు చేసిన వారం రోజుల్లో ప్రక్రియ పూర్తిచేయాలని అధికారులను రఘుమా రెడ్డి ఆదేశించారు.

# మోడీ పాలనలో పెరిగిన నిరుద్యోగం

(మొదటి పేజీ తరువాయి)

ఓరోజురోజుకి మద్దతు పెరుగుతోందని రాహుల్ గాంధీ అన్నారు. అత్యంత అవినీతి ప్రభుత్వం తెలంగాణ సర్కార్ అని ఆయన ఆరోపించారు. మియాపూర్ స్కాం, కాళేశ్వరం ప్రాజెక్టులే ఇందుకు నిదర్శనమని చెప్పారు. టీఆర్ఎస్, బీజేపీ పార్టీలు వ్యాపార సంస్థలుగా కొనసాగుతున్నాయని రాహుల్ వ్యాఖ్యానించారు. మోడీ ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు, జీఎస్టీ, నల్ల చట్టాల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని రాహుల్ అన్నారు. మోడీ ప్రభుత్వం కారణంగా దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకి పెరుగుతోందని ఆవేదన చెందారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ప్రజలకు భారంగా మారాయని కేంద్రం తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసమే భారత్ జోడో యాత్ర చేస్తు?న్నామని చెప్పారు. 3వేల 500 కిలో మీటర్లు నడవటం అంత ఆషామాషీ విషయం కాదన్నారు. మీ శక్తిని ధారపోసి నాతో అడుగేస్తుంటే.. కష్టం తెలియటం లేదని చెప్పిన ఆయన జోడో యాత్రకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 23న తెలంగాణాలో భారత్ జోడో యాత్ర ప్రవేశించింది. కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు జిల్లా నుండి నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజక వర్గంలోకి రాహుల్ యాత్ర ప్రవేశించింది. 3 రోజుల విరామం తర్వాత రాహుల్ గాంధీ తెలంగాణాలో భారత్ జోడో యాత్రను నేడు పునః ప్రారంభించారు. రెండు వారాల పాటు రాహుల్ గాంధీ పాదయాత్ర తెలంగాణాలో సాగనుంది. ఉదయం 6 గంటలకు మక్తల్‌లోని కేవీ సబ్‌స్టేషన్ నుంచి పాదయాత్ర ప్రారంభం కాగా బొందల్‌కుంట వద్ద పాదయాత్రకు బ్రేక్ ఇచ్చారు. ఆ తర్వాత రాహుల్ గాంధీ విశ్రాంతి తీసుకున్నారు. తిరిగి సాయంత్రం 4 గంటలకు రాహుల్ పాదయాత్ర ప్రారంభం అయింది. సాయంత్రం ఏడుగంటల సమయంలో మగ్రికల్‌లోని మందిప్లలె వద్ద యాత్రకు విరామం ఇస్తారు. భారత్ జోడో యాత్ర 16 రోజుల పాటు తెలంగాణలో సాగనుంది. 19 అసెంబ్లీ, 7 పార్లమెంట్ నియోజక వర్గాల మీదుగా మొత్తం 375 కిలో మీటర్లు పాద యాత్ర కొనసాగిస్తారు. తెలంగాణలో పాదయాత్రలో భాగంగా పలు ప్రాంతాల్లో మీటింగ్‌లు ఏర్పాటు చేశారు. రోజుకు సగటున 20 నుంచి 25 కిలోమీటర్ల మేరకు పాదయాత్ర ఉంటుంది.

## మొయినాబాద్ ఘటనపై విచారణకు సిద్ధం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

గంటపాటు మీ కోసం ఎదురుచూస్త అని పేర్కొన్నారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేల హైడ్రామా వ్యవహారానికి సంబంధించి కొత్త కొత్త వీడియోలు, ఆడియోలను తయారు చేస్తున్నరని తెలిసిందన్నారు. ఎఫ్ఐఆర్ లో బీజేపీ ప్రస్తావన ఉందనే విషయం కేవలం ఆ రెండు చానళ్లలోనే ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. ఈ పొలిటకల్ డ్రామా కోసం ఆ పోలీస్ కమిషనర్ ఏరియానే ప్రత్యేకంగా ఎంచుకున్నరు. ఆ కమిషనర్ దీని నుంచి తప్పించుకోగలడా ? ఈ వ్యవహారం జరిగిన లొకేషన్ లో ఒక ఏసీపో.. డీపీపో మాట్లాడిన మాటలను ప్రసారం చేయొద్దని కొన్ని టీవీ చానళ్లకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వెళ్లాయి. దీంతో వాటిని ప్రసారం చేయలేదని బండి సంజయ్ వివరి

## జోడో యాత్ర ద్వారా ప్రజల

# సమస్యలపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

రాబోయే రోజుల్లో వాటి పరిష్కారానికి కృషి చేస్తారని చెప్పారు. ఇందుకోసం చేపట్టిన జోడో యాత్రలో ప్రజలతో మమేకం అవుతున్నారని అన్నారు. రైతు స్వరాజ్య వేదిక ద్వారా రైతులను కలిసిన రాహుల్ గాంధీ..రేపు చేనేత, పోడు భూములను సేద్యం చేసుకుంటున్న వారి సమస్యలను తెలుసుకుంటారని చెప్పారు. తెలంగాణ లో 25లక్షల మంది రైతులకు అన్యాయం జరుగుతుందని..2011 కౌలు రైతుల



చట్టాన్ని కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకునే అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రంలో 80శాతం మంది కౌలు రైతులు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులకు పంటల బీమా ఇవ్వడం లేదన్నారు. పంట నష్టపరిహారం కింద వారికి ఎలాంటి సహాయం చేయడం లేదని చెప్పారు. పంటల బీమా లేని ఏకైక రాష్ట్రం తెలంగాణెళి అన్నారు. ధరణి పోర్టల్ అవకతవకలపై కాంగ్రెస్ రైతుల పక్షాన పోరాడుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం లోకి వస్తే వరంగల్ డిక్లరేషన్ ఉన్న అంశాలను కౌలు రైతులకు అమలు చేస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కి గౌడ్ తెలిపారు. పంట నష్టపోయి..అప్పులు తీర్చలేక, పరిహారం అందక ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అన్నదాతలు పండించిన పంటకు కనీస మద్దతు ధర కల్పించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశంలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాదాన్యత కల్పిస్తామని రాహుల్ గాంధీ అన్నదాతలకు హామీ ఇచ్చారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ అన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు తెలంగాణలో 6,500 మంది రైతులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులను గుర్తించి వారికి కూడా రైతు బంధు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎవరైతే వ్యవసాయం చేస్తున్నారో వారికి సహాయం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. కౌలు రైతులకు ఎలాంటి సహాయం లేకపోతే అప్పులపాలవుతున్నారని తెలిపారు. పంట నష్టపరిహారం కౌలురైతులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు చట్టాలను అమలు చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ అంతా అవకతవకలుగా ఉందన్నారు. అది ధరణి పోర్టల్ కాదది భస్మాసుర పోర్టల్ విమర్శించారు. ఆదివాసీ రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఫామ్‌హౌజ్ వ్యవహారంపై

# హైకోర్టుకు బిజెపి

(మొదటి పేజీ తరువాయి)

దెబ్బ తీసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో తమ పార్టీకి వస్తున్న ఆదరణ చూడలేకనే టీఆర్ఎస్ కుట్ర



చేసిందని పిటిషనర్ పేర్కొన్నారు. సీబీఐ, సిట్టింగ్ జడ్జితో ఈ కేసును సమగ్రంగా విచారణ జరిపించాలని కోరారు. పిటిషన్‌లో 8 మందిని ప్రతివాదులుగా చేర్చారు. తెలంగాణ హోం ప్రిన్సిపల్ సెక్రెటరీ, తెలంగాణ డీజీపీ, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, రాజేంద్ర నగర్ ఏసీపీ, మొయినాబాద్ ఎస్‌హెచ్‌వో, కేంద్ర హోం ఆఫర్స్, సీబీఐ, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని ప్రతివాదులుగా చేర్చారు. బీజేపీ ప్రచారాలను అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయని, అందులో భాగంగానే మొయినాబాద్ ఫాంహౌస్ ఘటన అని గుజ్జల ప్రేమేందర్ రెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు. కాగా ఈ పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారం విచారణ చేయనుంది.

## టీఆర్ఎస్ 8ఏళ్ల పాలనపై

# బిజెపి ఛార్జ్‌షీట్

(మొదటి పేజీ తరువాయి)

గంటపాటు మీ కోసం ఎదురుచూస్త అని పేర్కొన్నారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేల హైడ్రామా వ్యవహారానికి సంబంధించి కొత్త కొత్త వీడియోలు, ఆడియోలను తయారు చేస్తున్నరని తెలిసిందన్నారు. ఎఫ్ఐఆర్ లో బీజేపీ ప్రస్తావన ఉందనే విషయం కేవలం ఆ రెండు చానళ్లలోనే ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. ఈ పొలిటికల్ డ్రామా కోసం ఆ పోలీస్ కమిషనర్ ఏరియానే ప్రత్యేకంగా ఎంచుకున్నరు. ఆ కమిషనర్ దీని నుంచి తప్పించుకోగలడా ? ఈ వ్యవహారం జరిగిన లొకేషన్ లో ఒక ఏసీపో.. డీపీపో మాట్లాడిన మాటలను ప్రసారం చేయొద్దని కొన్ని టీవీ చానళ్లకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వెళ్లాయి. దీంతో వాటిని ప్రసారం చేయలేదని బండి సంజయ్ వివరించారు. ఎమ్మెల్యే బంధువు కారులోనే బ్యాగులు ఉన్నాయి. వాటిలో పైసలున్నయో.. ఏమున్నయో మీడియాకు చూపించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ఫిల్మ్ నగర్ లోని దక్కన్ కిచెన్ సెంటర్, ఎమ్మెల్యేల హైడ్రామా జరిగిన ఫామ్ హౌజ్ ల సీసీ ఫుటేజీలను తీస్తే బండారమంతా బయటపడుతుందన్నారు. సీపీ ఫోన్ కాల్ లిస్ట్, ముఖ్యమంత్రి కేసీఆర్ ల్యాండ్ లైన్ ఫోన్ కాల్ లిస్ట్ తీస్తే విషయాలు వెలుగులోకి వస్తాయని ఆరోపించారు. మునుగోడు ఉప ఎన్నికల చార్జ్‌షీట్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాస్తవ పరిస్థితులు వివరించడానికే చార్జ్‌షీట్ విడుదల చేసినట్లు తెలిపారు. స్వార్థపు ఆలోచనలతో మునుగోడు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. మునుగోడు ఎన్నికల్లో ఏం చేస్తారో కేసీఆర్ చెప్పడం లేదని.... ఏం చేస్తామో తాము చెప్పామని అన్నారు. అభ్యర్థిని వెంటబెట్టుకుని తిరిగేందుకు ఆ పార్టీ ఎమ్మెల్యేలే భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. కమెడియన్లకంటే దిగజారాడు సీఎం కేసీఆర్ అని అన్నారు. మీడియాకు ఇబ్బందులు జరిగితే మొదట స్పందించేది బీజేపీనే అని....వాస్తవ పరిస్థితులు చూపించాలని ఆయన సూచించారు. ప్రగతి భవన్ సీసీ ఫుటేజ్ బయట పెట్టాలని... అలాగే సీపీ, నలుగురు ఎమ్మెల్యేల కాల్ లిస్టు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. కొత్త ఆడియోలు తయారు చేస్తున్నారు అవి ముఖ్యమంత్రి కి ఇంకా అందలేదట అంటూ యెద్దేవా చేశారు. ఫామ్‌హౌజ్ వ్యవహారంపై హైకోర్టును ఆశ్రయిస్తామని... చట్టాన్ని నమ్ముతామని... వదిలేది లేదు సీబీఐ విచారణ జరగాలని పట్టుబట్టారు. పైసలు దొరికితే చూపించాలని... అందులో ఉన్నవి పైసలా, బాంబులా అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై ఎన్నికల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేస్తామని బండి సంజయ్ వెల్లడించారు.సమావేశంలో ఎంపీ ధర్మపురి అరవింద్, బీజేపీ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ జి.వివేక్ వెంకటస్వామి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్.ఇంద్రసేనారెడ్డి, మాజీమంత్రి చంద్రశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దుగ్యాల ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షులు డాక్టర్ మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతామూర్తి, అధికార ప్రతినిధులు సీహెచ్.విఠల్, ఎన్వీ సుభాష్, జె.సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఉప ఎన్నికను రద్దు చేయండి

### ఎన్నికల సంఘాన్ని కోరిన మాజీ ఎమ్మెల్యే గోనె

**హైదరాబాద్,అక్టోబర్27:** మునుగోడు అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉపఎన్నికను రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నేత గోనె ప్రకాశరావు ఎన్నికల కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ కు లేఖ సమర్పించినట్లు మీడియాకు వెల్లడించారు. మునుగోడు ఉపఎన్నిక ప్రచారపర్వంలో అన్ని పార్టీలు డబ్బులు, మద్యం విపరీతంగా పంచుతున్నాయని ఆరోపించారు. ఎన్నికల నిబంధనలు ఏ పార్టీ కూడా పాటించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అధికార టీఆర్ఎస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలను గ్రామాలకు ఇంచార్జ్‌లుగా నియమించి ఓటర్లను ప్రలోభపెడుతున్నారని ఆరోపించారు. టీఆర్ఎస్ తోపాటు బీజేపీ కూడా ఓటర్లకు వేలకు వేలు పంచేందుకు సిద్ధమయ్యాయని తెలిపారు. ఇప్పటికే కోట్ల రూపాయలు ఖర్చు చేశారని ఈసీకి సమర్పించిన లేఖలో పేర్కొన్నారు.

## ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

శౌర్యదివాస్‌లో రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. క్యరాజ్యసమితిలో పాకిస్తాన్ మానవహక్కుల కోసం పోరాడుతున్నట్లు చెప్పుకుంటోందని... కానీ పీవోకేలో మాత్రం ప్రజల హక్కులను కాలరాస్తోందని రాజ్ నాథ్ సింగ్ మండిపడ్డారు. పీవోకేలో ప్రజలు అనేక బాధలు పడుతు న్నారని చెప్పారు. త్వరలో వారి బాధలను తొలగిస్తామన్నారు. మోడీ నాయకత్వంలో 370 అర్టికల్‌ను రద్దు చేశామని గుర్తు చేశారు. దీని వల్ల జమ్మూ కశ్మీర్ ప్రజలు స్వేచ్ఛాయుత జీవితాన్ని అనుభవిస్తున్నారన్నారు. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్రప్రాంతాలుగా మారిన తర్వాత అభివృద్ధిలో దూసుకుపోతున్నాయన్నారు. త్వరలో ఈ అభివృద్ధి ప్రయాణం గిల్గిట్, బాల్టిస్థాన్‌కు చేరుకుంటుందన్నారు.

## చైనాలో మళ్లీ పెరుగుతున్న కొత్త కరోనా కేసులు

(మొదటి పేజీ తరువాయి)

ఫుల్ లాక్‌డౌన్ పెట్టారు. దేశవ్యాప్తంగా అనేక ఆంక్షలు విధించారు. ఈ ఏడాది ఒమిక్రాన్ వేరియంట్ చైనాపై తీవ్ర ప్రభావమే చూపింది. ప్రపంచంలో రెండో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన చైనా మార్కెట్లను కూడా దెబ్బతీసింది. చైనాలోని ఝెంగ్‌ఝూ, డాటాంగ్, షిన్ నగరాలలో కొత్త ఆంక్షలు పెట్టారు. బీజింగ్‌లోని యూనివర్సల్ రిసార్ట్ థీమ్ పార్క్‌ను బుధవారం మూసేశారు. కొవిడ్-19 విషయంలో జీరో టాలరెన్స్ విధానానికి చైనా కట్టుబడి ఉంది. వైరస్‌ను కట్టడి చేయడానికి ఇది తప్పనిసరి అని అక్కడి అధికారులు చెబుతున్నారు.



మునుగోడు ఉప ఎన్నిలలో భాగంగా, చౌటుప్పల్ మున్సిపాలిటిలోని 9, 10 వార్డులలో ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి జి. రాజేశం గౌడ్, జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్, రాయికల్ మున్సిపల్ ఛైర్మన్ మోర హనుమాండ్లు, ఇతర తెరాస నాయకులు

## మునుగోడులో బీసీలకు అన్యాయం

### మూడు ప్రధాన పార్టీలు రెడ్డికే టిక్కెట్లు...

**జగిత్యాల అక్టోబర్ 27 (ప్రజామంటలు):** మునుగోడు ఓటర్లలో 66 శాతం ఓటర్లు ఉన్న బీసీ వర్గాన్ని మూడు ప్రధాన పార్టీలు అన్యాయం చేశాయని జిల్లా బీసీ



సంఘ%శీ% అధ్యక్షుడు గాజుల నాగరాజు విమర్శించారు. మంగళవారం ఆయన జగిత్యాలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ... నల్గొండ ఉమ్మడి జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో బీసీలు అధికంగా ఉన్నది మునుగోడు నియోజకవర్గం అయినప్పటికీ, ప్రధాన పార్టీలు రెడ్డి వర్గానికి టిక్కెట్లు ఇవ్వడం కరెక్ట్ కాదన్నారు. మూడు ప్రధాన పార్టీలకు మునుగోడు బీసీ ఓటర్లు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని నాగరాజు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి బార్గవరాం, బొమ్మకంటి చంద్రయ్య, రంగు శ్రీకాంత్ గౌడ్, గుగ్గిళ్ళ సత్యనారాయణ, గాలిపెల్లి గంగాప్రసాద్, బాలె వరుణ్, జనగాం రాజారెడ్డి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి క్రీడ పోటీలకు ఎంపికైన

## గొల్లపెల్లి మండల విద్యార్థులు

**గొల్లపల్లి అక్టోబర్ 26 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం చెందిన ముగ్గురు విద్యార్థులకు అండర్ 18 జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలో తమ ప్రతిభాపాటాలను ఆటలో కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. ఈనెల 23న గొల్లపెల్లి మండల కేంద్రంలో జరిగిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి జూనియర్ వాలీబాల్ క్రీడ పోటీల్లో మండలానికి చెందిన మండల ప్రసన్న, వరి





కొప్పుల రఘుపతి, పిట్టల అరుణ్ (చందోలి) అనే విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయి క్రీడ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 28 నుంచి 31 వరకు భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ఖమ్మం పట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీ పోలకు ఎంపికైన క్రీడాకారులను సర్పంచులు ముస్కు నిశాంతిరెడ్డి, అలిశెట్టి రవీందర్, ఉపసర్పంచ్ రాజశేఖర్, వైఎస్ ఎంపీ ఆవుల సత్యం, వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గురిజాల బుచ్చిరెడ్డి, మండల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



**జనగామ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** నేడు, రేపు అక్టోబర్ 28, 29 తేదీలలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలను జయప్రదం చేయాలని జిల్లా రైతులను తెలంగాణ రైతు సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధర క్వింటాల్ కు రూ.2040 లు రైతులకు ఏమాత్రం గిట్టుబాటు కాదని చెప్పారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం క్వింటాల్ ధాన్యానికి రూ. 2707 లు ప్రకటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అదనంగా కేరళ ప్రభుత్వం రూ. 800 ప్రకటించి క్వింటాల్ ధాన్యాన్ని రూ. 2850 లకు కొనుగోలు చేస్తోందన్నారు.

### విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని

## నేడు కలెక్టరేట్ ముట్టడి

**జనగామ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ)ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం ముఖ్య అతిథిగా పాల్గొని



మాట్లాడుతూ.... విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలని,పెంచిన ఇంజనీరింగ్ ఫీజులను తగ్గించాలని,పెరిగిన ధరలకనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలని, ఇంటర్మీడియట్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసి, కళాశాలలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జరిగే జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సందీప్ నాయకులు రమేష్ దొడ్డి సురేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి వైఖరికి నిరసనగా బుగ్గారం పట్టణ శాఖ ఆధ్వర్యంలో

## మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

**బుగ్గారం అక్టోబర్ 27 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్, మరియు బుగ్గారం ఎంపీపీ జడ్పిటిసి బాదినేని రాజమణి రాజేందర్ సూచనల మేరకు మన ఎమ్మెల్యేలు రెడ్ హ్యాండెడ్ గా పోలీసులకు పట్టించిన ఎమ్మెల్యేలకు ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఆటలు సాగవని రానున్న రోజుల్లో



కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయుటకు నిరసనగా పెద్ద ఎత్తున బుగ్గార మండల కేంద్రంలో ప్రధాని మోడీ బొమ్మను దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.... కేంద్రంలో ఉన్న అధికార బిజెపి ప్రభుత్వం అధికారం లేని రాష్ట్రాలలో ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ ప్రభుత్వాలను కైవసం చేసుకోవాలని చూస్తున్నా సంగతి ప్రజలకు తెలుసు తెలంగాణ రాష్ట్రంలో దేశంలో కెసిఆర్ కు పెరుగుతున్న ఆదరణ చూసి చూడలేక బిజెపి నాయకులు మోడీ అమిత్ షా కెసిఆర్ ను ఇబ్బందికి గురి చేయాలని మన తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేలను కొనుగోలు చేయుటకు ప్రయత్నాలు ప్రారంభించారు ఈ ప్రయత్నాలను మొదట్లోనే కేసీఆర్ దేశ ప్రధాని అవుతారని తెలుపుతూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులు పొన్నం సత్తన్న మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అబ్దుల్ రహమాన్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నక్క జితేందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంగా శ్రీనివాస్ టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు తిరుపతి టిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షులు రాజేందర్, టిఆర్ఎస్ పట్టణ మైనార్టీ అధ్యక్షులు బాబర్, టిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు గంగారెడ్డి వార్డు సభ్యులు పొన్నం శంకర్, సామ్యాన్ ప్రభాకర్, వెంకటేష్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంజి జగన్, జక్కుల లింగన్న, బుజ్జన్న తిరుపతి, మహిళా నాయకురాలు విజయలక్ష్మి, ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్ వార్డెన్ ను సస్పెండ్ చేయాలి

- విధుల పట్ల నిర్లక్ష్యం
- అయోమయంలో విద్యార్థులు
- యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాలోతు రాజేష్ నాయక్

**భీమదేవరపల్లి అక్టోబర్ 27 (ప్రజామంటలు):** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం భీమదేవరపల్లి మండల కేంద్రంలోని ముల్కనూరు ఎస్సీ బాయ్స్ హాస్టల్ ను యుఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ, ఒక పక్క రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తూ విద్యార్థులకు అనేక వసతులు కల్పిస్తూ విద్యార్థుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని అధికారులకు మరియు మ్యాట్రిన్లకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వున్నారు. విద్యార్థులకు కనీసం త్రాగునీరు, స్నాక్స్, పెట్టే భోజనం, నాణ్యత లేకుండా చేస్తూ హాస్టల్ తెరుచు కున్నప్పటినుండి నేటి వరకు కోడిగుడ్లు ఇవ్వకపోవడం వార్డెన్ నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్నారు. విద్యార్థులకు కనీసం హాస్పిటల్ వెళ్లాలంటే కూడా ఎవరు తీసుకెళ్తారో అర్థం కాని దయానీయమైన పరిస్థితుల్లో విద్యార్థులు కొట్టు మిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డెన్ నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే సమస్యలపై అధికారులు స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్ ను వెంటనే సస్పెన్షన్



చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికై జిల్లా కలెక్టర్ కార్యాలయంకు వెళ్తామని వారు తెలిపారు.

## సహకార సంఘానికి సభ్యుడే విశిష్ట అతిథి

- సంక్షేమ పథకాల ద్వారా రూ. 41,14,616 చెక్కుల పంపిణీ
- సంఘు అధ్యక్షులు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి

**భీమదేవరపల్లి అక్టోబర్ 27 (ప్రజామంటలు):** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రైతుల పాలిటి కల్పతరువు ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘము పరిధిలో అక్టోబర్, 2022 వరకు 23 మంది సంఘ సభ్యులు మరణించగా సంక్షేమ పథకముల ద్వారా వారి వారసులకు అప్పు మాఫితో పాటు, సంక్షేమపథకములు, వాటాలు, డిపాజిట్లకు సంబంధించి రూ. 41,14,616/- విలువగల చెక్కులను సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి డైరెక్టర్ల సమక్షములో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ సంఘానికి సభ్యుడే విశిష్ట అతిథి అని అన్నారు. సభ్యుని సంక్షేమమే సంఘ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జనరల్ మేనేజర్ మారుపాటి రాంరెడ్డి, సంఘ ఉపాధ్యక్షులు చీకట్ల రాజయ్య, డైరెక్టర్లు కూన కనుకయ్య, కడారి ఆదాం, మార్పాటి జయపాల్ రెడ్డి, అంబాల రాములు, గజ్జి వీరయ్య, బేల కనుకమ్మ, అన్నం తిరుపతి రావు,



కంది రవిందర్ రెడ్డి, గద్ద అయిలయ్య, ఈర్ల మూగయ్య, కంకల భాగ్య, బానోతు కిషన్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కేసిఆర్ దిష్టిబొమ్మ దహనం

**తరిగొప్పుల అక్టోబరు 27 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆదేశం మేరకు తరిగొప్పుల బిజెపి మండల



అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ.... మునుగోడు ఉప ఎలక్షన్లో టిఆర్ఎస్ పార్టీ గెలిచే సత్తా లేక ఓటమి భయంతో కేసీఆర్ వాళ్లయొక్క బానిస ఎమ్మెల్యేల తో డ్రామాలాడించడం సిగ్గుచేటు అన్నారు. ఆడుతున్న డ్రామాకు నిరసనగా కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. బిజెపి నలుగురు టిఆర్ఎస్ ఎమ్మెల్యే లను 15 కోట్లకు కొనుగోలు చేశారు అని అసత్య ఆరోపణలు సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే తలమానికం అని ప్రగల్భాలు పలికిన ముఖ్య మంత్రి కేసీఆర్ మునుగోడులో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు జడ్పీటీసీలు ఎంపీటీసీలు చివరికి స్వయంగా కేసీఆర్ కూడా ఒక మండలాన్ని తీసుకోవడం దేనికని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామ్ బ్రహ్మాచారి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎడవెల్లి రామ్ నర్సింహారెడ్డి, మండల ఉపాధ్యక్షులు కొన్నె రాజు, కర్రె పోచయ్య, యువ మోర్చా మండల అధ్యక్షులు జంగా వీరకుమార్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అర్జుల అంజిరెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ కలకుంట్ల రాజేందర్, అంకం నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ మాల మహానాడు

## 17వ వార్షికోత్సవం

### జనగామలో జండావిష్కరణ

**జనగామ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ ఆదేశాల మేరకు జాతీయ మాల మహానాడు 17వ వార్షికోత్సవం సందర్భంగా జనగామ జిల్లా



జనగామ టౌన్ లో మాల మహానాడు జనగామ పట్టణ అధ్యక్షుడు గునిగంటి నరేష్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డిసెంబరు 18 వరంగల్ లో జరిగే భారీ బహిరంగసభకు జిల్లాలోని ప్రతి మాల పాల్గొని సభ విజయ వంతం చేయ్యాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కార్యదర్శి గునిగంటీ చంద్ర శేఖర్, జిల్లా ప్రధనకార్యదర్శి ఏడ్ల భాస్కర్, జిల్లా యూత్ అధ్యక్షులు గద్ద సాయికుమార్, జిల్లా సీనియర్ నాయకులు తాటి భిక్షపతి, మేకల యాదగిరి, జిట్ట లింగస్వామి, మేకల అంజయ్య, మేకల నరసయ్య, గొల్లపల్లి నరసయ్య, చింతల నవీన్, దారం శ్రీనివాస్, మేకల అరుణ్, జిట్ట మహేష్ పాల్గొన్నారు.

### వంగర, ముల్కనూర్

## పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌస్

### హాజరైన సి.ఐ. శ్రీనివాస్

**భీమదేవరపల్లి అక్టోబర్ 26 (ప్రజామంటలు):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలల్లో భాగంగా వంగర, ముల్కనూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సైలు మౌనిక రెడ్డి, ప్రవీణ్ కుమార్ పోలీస్ అమరుల త్యాగాలను స్మరిస్తూ విద్యార్థిని విద్యార్థులకి ఓపెన్ హౌస్ కార్యక్రమం






నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏల్కతుర్తి సిఐ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోలీసు చట్టాల గురించి, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి, డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి వివరించారు. సైబర్ నేరాల గురించి డయల్ 100, షీ టీమ్, పోలీస్ విధులు, ఉపయోగిస్తున్న టెక్నాలజీ, పోలీస్ స్టేషన్ ఆవరణ, ఎస్హెచ్ఓ రూమ్, స్టేషన్ రైటర్, లాక్ అప్స్, రిసెప్షన్, ఇన్చార్జి రూమ్, టెక్ టీం రూమ్, తదితర పరిసరాలను విహెచ్ఎఫ్ వైర్లెస్ సెట్ చూపించి పోలీస్ అధికారులు నిర్వహిస్తున్న విధుల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. పోలీస్ స్టేషన్లో దరఖాస్తు రాగానే విచారణ చేసి ఏ విధంగా కేసు నమోదు చేయడం జరుగుతుంది, నిందితులను అరెస్టు చేయడం, కేసు పరిశోధన చేయడం తదితర అంశాల గురించి వివరించారు.

### టిఆర్ఎస్ ఆధ్వర్యంలో

## నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దహనం


**జగిత్యాల అక్టోబర్ 27 (ప్రజామంటలు):** జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆదేశానుసారం కేంద్రంలోని బిజెపి తెలంగాణ కుచెందిన నలుగురు 4 గురు తెరాస ఎమ్మెల్యే లను అప్రజాస్వామ్యంగా



డబ్బు బేరసాలతో కొనాలనే విధానాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఈరోజు జగిత్యాల పట్టణ తహసిల్ చౌరస్తా లో మోడి దిష్టి బొమ్మ దహనం చేసి నిరసన తెలిపిన జిల్లా గ్రంథాలయ చైర్మెన్ డా. గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ చైర్మన్ నక్క రాధ, మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, పట్టణ యూత్ అధ్యక్షులు గిరి, పట్టణ పార్టీ ఉప అధ్యక్షులు ఓల్లెం మల్లేశం, స్థానిక కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీఎస్ఎన్ పిడిసిఎల్లో డీ.ఈ. ల బదిలీ

**హన్మకొండ అక్టోబర్ 27 (ప్రజామంటలు) :** జిల్లా వ్యాప్తంగా డివిజన్ ఇంజనీర్ల బదిలీల్లో టీఎస్ ఎన్పీడీసీఎల్ యాజమాన్యం విడతల వారీగా




బదిలీలు చేపట్టారు. ఈ నెల 22న ఎన్పీడీసీఎల్ పరిధిలో 21 మంది డీఈలను బదిలీ చేయగా తాజాగా బుధవారం రాత్రి మరో 24 మంది డీ.ఈ. లను బదిలీ చేస్తూ టీఎస్ ఎన్పీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్ రావు ఉత్తర్వులు జారీ చేశారు.

# కొనుగోళ్ల వ్యవహారంపై ఉన్నతస్థాయి విచారణ జరపాలి!

అధికార టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు ప్రయత్నాలు జరిగినట్లుగా బుధవారం రాత్రి జరిగిన ఎపిసోడ్ చూస్తుంటే నమ్మశక్యంగా లేదు. ఎందుకంటే వచ్చిన వారు ఎవరు..ఎవరు పంపించారన్నది పక్కన పెడితే..కొనాలనుకున్న నలుగురు ఎమ్మెల్యేలతో వీరికిగల సంబంధాలను ముందుగా బయటపెట్టాలి. ఎమ్మెల్యేలను కొనాలనుకుంటే ఇలా నేరుగా సూట్‌కేసులు తీసుకుని వస్తారా అన్నదే నమ్మశక్యంగా లేదు. ఆ నలుగురు ఎమ్మెల్యేలతో పరిచయం లేకుండా ఇలా ఎకాఎకిన వారు డబ్బు సంచులతో ..ఎమ్మెల్యే ఫామ్ హౌజ్‌కు నేరుగా వాలిపోతారా అన్నది కూడా నమ్మశక్యంగా లేదు. ఒకవేళ బిజెపి కొనాలనుకుంటే ఇలానే చేస్తుందా అన్నది కూడా అనుమానమే. అలా కాకుండా ఇందులో బిజెపి ప్రమేయం ఉన్నా..లేదా బిజెపి ఆరోపిస్తున్నట్లు టిఆర్ఎస్ గేమ్ ప్లాన్ ఉన్నా నిగ్గు తేలాల్సిందే. ఎవరు తప్పు చేసినా చీల్చి చెండాడా ల్సిందే. అందుకే ఈ వ్యవహారంపై లోతుగా విచారణ జరగాలి. అవసరమైతే సిబిఐ విచారణ చేసి.. ప్రజా స్వామ్యంలో ఇలాంటి దుర్మార్గాలను ఎండ గట్టాల్సిందే. ఇప్పుడున్న పరిస్థితుల్లో నలుగురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం వల్ల వచ్చే ప్రయోజనం బిజెపికి ఉండదు. ఎందుకంటే బిజెపి చేయదల్చుకుంటే ఏకంగా ప్రభుత్వాన్నే తారుమారు చేస్తుంది. అందుకు ప్రణాళికలు వేరుగా ఉంటాయని గతంలో జరిగిన ఘటనలు రుజువు చేస్తున్నాయి. ఇకపోతే తెలంగాణలో 12మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను టిఆర్ఎస్‌లో చేర్చుకోవడం వెనక గతంలో పెద్ద డ్రామానే నడిచింది. అది మాత్రం బయటకు రాలేదు. వారు ఎలా చేరారన్న దానిపైనా ఇప్పటికీ అనేక అనుమానాలు ఉన్నాయి. అలాంటి పెద్ద ఘటన ముందు తాజా ఘటన చాలా చిన్నది. అధికార టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను రూ. 400 కోట్లతో కొనుగోలు చేసేందుకు కొందరు ప్రయత్నం చేసినట్లుగా చేసిన ఆరోపణల్లో బలమైన కారణాలు మాత్రం కానరావడం లేదు. కథ,స్క్రీన్‌ప్లే ఎవరు రాసారో కానీ కట్టుకథలానే ఉంది. ఒకవేళ బిజెపి ఈ పని చేయించి ఉంటే దానిని నిగ్గదీయాల్సిందే. అందుకు స్వయంగా టిఆర్ఎస్ సిబిఐ విచారణకు డిమాండ్ చేయాలి. ఈ ఘటనను అడ్డం పెట్టుకుని రాజకీయం చేయకుండా విచారణతో నిగ్గు తేల్చాలి. వీధుల్లో పడి ధర్నాలు, ర్యాలీలు చేయడం వల్ల సమస్య మరుగున పడగలదు. మునుగోడు ఉప ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ తెలంగాణ రాజకీయాల్లో ఇలాంటి పెనుప్రకంపనలు చోటుచేసుకున్న తీరును ఎండగట్టాల్సిందే. ఈ యత్నాన్ని సైబరాబాద్ పోలీసులు భగ్నం చేశామని అంటున్నారు. ఎమ్మెల్యేల కొనుగోలుకు యత్నించిన మధ్య వర్తులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ప్రకటించారు. అంతేకాదు.. దాదాపు గంటన్నరపాటు సాగిన బేరసారాలను రహస్యంగా ఆడియో, వీడియో రికార్డింగ్ కూడా చేశామని పోలీసులు అంటున్నారు. వారి నుంచి భారీగా నగదును స్వాధీనం చేసుకున్నట్టు ప్రచారం జరుగుతోందిగానీ.. పోలీసులు ఆ విషయాన్ని నిర్ధారించడం లేదు. నిజంగా ఇది బేరసారాలు




జరిపిన ఘటన అయితే దీనిపై టిఆర్ఎస్ గట్టిగా పోరాడాలి. దేశవ్యాప్తంగా తీవ్ర రాజకీయ సంచలనం సృష్టించిన ఈ సంఘటన హైదరాబాద్ నగర శివార్లలోని మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లోని ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌లోనే జరిగింది. నిజానికి ఈ పామ్‌హౌజ్‌లో పైలట్ రోహిత్ రెడ్డితో పాటు మిగతా ముగ్గురు ఎమ్మెల్యేలు ఎందుకు అక్కడికి వచ్చారు. ఢిల్లీకి చెందిన స్వామిజీతో పాటు మరో ఇద్దరు కూడా ఎందుకు వచ్చారన్నది నిగ్గు తేల్చాలి. ఈ ఆపరేషన్‌కు సంబంధించి సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర తెలిపిన వివరాలు కూడా నమ్మదగినవిగా లేవు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పైలెట్ రోహిత్‌రెడ్డి (తాండూరు), గువ్వల బాలరాజు (అచ్చంపేట), బీరం హర్షవర్ధన్‌రెడ్డి (కొల్లాపూర్), రేగా కాంతారావు (పినపాక)ను ఢిల్లీకి చెందిన కొందరు వ్యక్తులు సంప్రదించారని చేస్తున్న విషయంలో నిగ్గు తేల్చాలి.

నేరుగా ఎవరైనా ఇలా సంప్రదిస్తారా అన్నదే ఇక్కడ ముఖ్యం. పార్టీ ఫిరాయిస్తే వారికి ఒక్కొక్కరికీ రూ. 100 కోట్ల చొప్పున ఇస్తామని.. దాంతోపాటు కాంట్రాక్టులు కూడా ఇప్పిస్తామని ప్రలోభానికి గురిచేసేందుకు ప్రయత్నించారని..ఎమ్మెల్యేలు సమాచారం ఇస్తేనే తాము రంగంలోకి దిగామని సైబరాబాద్ సిపి చెబుతున్నారు. అప్రమత్తమైన ఎమ్మెల్యేలు దీనిపై తమకు ఫిర్యాదు చేశారని.. తమకు డబ్బులు, కాంట్రాక్టులు, పదవులు ఎర చూపించి పార్టీ మారాలని బలవంతం చేస్తున్నారని టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇచ్చిన సమాచారం మేరకు పక్కా ప్రణాళిక ప్రకారం వల పన్ని ఈ ఆపరేషన్ నిర్వహించామని, ఢిల్లీ, తిరుపతి, హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు. నిజంగా ఎలాంటి పరిచయాలు లేకుండా ఇలా ఎమ్మెల్యేల కొనుగోలు చేస్తారా అన్నది అనుమానాస్పద వ్యవహారంగా ఉంది. ఆ ముగ్గురిలో ఒకరు ఫరీదాబాద్ ఆలయానికి చెందిన రామచంద్ర భారతి అలియాస్ సతీశ్ శర్మ కాగా, మరొకరు తిరుపతికి చెందిన సింహయాజులు, మూడో వ్యక్తి హైదరాబాద్‌కు చెందిన నందకుమార్ (డెక్కన్ ప్రైడ్ హోటల్ యజమాని) అని సైబరాబాద్ సీపీ వెల్లడించారు. సతీశ్ శర్మ, సింహ యాజులను నందకుమారే హైదరాబాద్‌కు తీసుకొచ్చినట్లు గుర్తించామని అంటున్నారు. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ కొనసాగుతోందని, మిగతా వివరాలు త్వరలో వెల్లడిస్తామని సీపీ తెలిపారు. ప్రస్తుతం వీరిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఫిరాయింపుల వెనుక ఉన్న సూత్రధారులు ఎవరు? ఇంత పెద్ద మొత్తంలో డబ్బు ఎవరు సమకూర్చారు? తదితరవిషయాలపై నిగ్గు తేల్చాలి. ఉన్నతస్థాయి విచారణకు టిఆర్ఎస్ డిమాండ్ చేయాలి. బిజెపికి ప్రమేయం ఉంటే దానిని ప్రజల ముందు దోషిగా నిలబెట్టాలి. ఒకవేళ ఇందులో కుట్ర కోణం ఉన్నా నిగ్గదీయాల్సిందే.

బేరసారాలకు వచ్చిన వారిలో ఫరీదాబాద్‌కు చెందిన స్వామిజీ.. నలుగురు ఎమ్మెల్యేలనూ బీజేపీ అగ్రనేత ఒకరితో ఫోన్‌లో మాట్లాడించేందుకు ప్రయత్నించినట్లు చెబు తున్నారు. ఆ అగ్రనేత ఎవరన్నది కూడా నిగ్గు తేల్చాలి. ఆ సమయంలో వారు ఎమ్మెల్యేలతో మాట్లాడించేందుకు ప్రయత్నించిన అగ్రనేత అమిత్ షా అని టీఆర్ఎస్ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. ఇక్కడ మరో విషయం ఏమంటే... ఎమ్మెల్యేల బేరసారాలకు వేదికైన అజీజ్‌నగర్‌లోని ఫామ్‌హౌస్ తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డిది. మధ్యవర్తుల అరెస్టు అనంతరం తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మినహా మిగతా ముగ్గురు ఎమ్మెల్యేలూ నేరుగా ప్రగతి భవన్‌కు వెళ్లారు. రాత్రంతా వారు ప్రగతి భవన్‌లోనే ఉన్నారు. ఇక్కడే అనుమానాలు బలపడుతున్నాయి. డబ్బులు, కాంట్రాక్టులతో వారిని ప్రలోభపెట్టిన వైనంపై.. ఈ వ్యవహారం వెనుక ఎవరి ప్రమేయం ఉందన్న అంశంపై నిగ్గు తేల్చాల్సిందే. ఇందుకోసం సిబిఐ లేదా న్యాయమూర్తితో విచారణ జరపాలి. ఇలాంటి వ్యవహారాలను తేలికగా తీసుకోరాదు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## మాయ రోగం బాలల కథ

పట్నంలో ఉంటున్న కూతురింటికి పార్వతమ్మ వచ్చింది. ఆమెకు అంతా కొత్తగాను, వింతగాను ఉంది.

పొద్దుటే" సుప్రభాతం కాస్త పెట్టండిరా అని "తన మనవన్ని బుజ్జగిస్తూ అడిగింది పార్వతమ్మ.



"అలాగే అమ్మమ్మ అంటూ టీవీ చూస్తున్న బంటి అన్నాడు.

"అయినా ఆ పాటలేంటి ఆ బట్టలు వేసుకోవడం ఏంటి ?ఏంటో మాయలోకం మా కాలంలో సినిమాల్లో కట్టుబొట్టు ఎంత బాగుండేయో అయినా కాలం ఆ సినిమాలు మళ్ళీ వస్తాయా "అంటూ బయటకు బాల్కనీలోకి వచ్చింది పార్వతమ్మ.

బయటకొచ్చిన పార్వతమ్మ వెంటనే పరుగులాంటి నడకతో ఇంట్లోకి వెళ్లి

"పాపం పక్కింటి వాళ్ళ కుర్రాడు అనుకుంటా మేడ మెట్లు ఎక్కుతూ ఆ కుర్రాడి మెడ పక్కకి తిరిగిపోయింది! నోరు వంకర పోయింది !!నాలుక బయటకు వచ్చింది! అంతేకాదు కళ్ళు కూడా తేలేశాడు. మెట్లమీద నిలబడే బిగు సుకుపోయాడు ! "అంటూ భయంగా అరిచింది పార్వతమ్మ.

పార్వతమ్మ అరుపులకు ఇంట్లోని వాళ్ళు బయటకి కంగారుగా వచ్చారు.

మెట్ల మీద ఉన్న కుర్రాడిని చూసి " అమ్మమ్మ భయపడకు ఆ చింటూ గాడు మా ఫ్రెండే !సెల్ఫీ తీసుకుంటున్నాడు!! కదా తాపీగా అన్నాడు బంటి.

"అయ్యయ్యో సెల్ఫీయో, బీపీయో? కాలం మారిపోయింది మాయదారి రోగాలు వస్తున్నాయి "అంటూ పార్వతమ్మ వాపోయింది.

"రోగం ఏంటి అమ్మమ్మ నీ రాగం ఆపు విసుక్కుంటూ చేతిలో రిమోట్ తో అన్నాడు బంటి.

"ఆ.. ఆ రోగం కాదు ఏంటి మొన్నటికి మొన్న ఓ కుర్రాడు ఏదో రైలు బండి ఎక్కి సెల్ఫీ తో చనిపోయాడంట కదా!?, మరేదో కాలువలో సెల్ఫీతోనే ఓ కుర్రాడు కొట్టుకుపోయేటంట కదా !?మీ తాతయ్య చెప్పారు .పట్టుమని పదేళ్లు నిండని పసివాళ్లను ఈ సెల్ఫీ రోగమే ప్రాణాలు తీస్తుంది! మూర్ఛ రోగం అయితే చేతిలో తాళాల గుత్తి పెడితే ,తే రుకునేవాళ్ళు, మరేంటో ఈ మాయదారి రోగం చేతిలో చెల్లుపోనుంటే చాలు 'సెల్ఫీ రోగం' పిల్లలకి వచ్చేస్తుంది?

ఓ దేవుడా! ఆ పసివాడిని కాస్త కాపాడవా" అంటూ దేవుడి గదిలోకి పరిగెత్తింది పార్వతమ్మ.

ప్రశ్నార్థకపు మొహం పెట్టి, దేవుడు గది వైపు చూడసాగాడు బంటి .లి

– అమ్మిన వెంకట అమ్మిరాజు
పేరూరు-507136
వాజేడు (మం) ములుగు, 9440708656

# నిబద్ధతకు ప్రతిరూపం రాఘవాచారి

## అక్టోబర్ 28... సంపాదక "చక్రవర్తుల" వర్ధంతి

నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, విలువలు, నిబద్ధతతో కూడిన జర్న లిజానికి మారుపేరుగా నిలిచిన పాత్రికేయులు, సంపాదకులు చక్రవర్తుల రాఘవాచారి. నిరంతరం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు చేశారు. రాఘవాచారి స్వస్థలం వరంగల్ జిల్లా పాలకుర్తి మండలం శాతాపురం. 1939 సెప్టెంబరు 10న ఆయన జన్మించారు. నిబద్ధతత, విలువలతో కూడిన జర్నలిజానికి మారుపేరుగా నిలిచారు. తెలుగు పబ్లిక్ రచయితల్లో నిరుప మానమైన మేధావి చక్రవర్తుల రాఘవాచారి, తెలుగు, ఇంగ్లీష్ సంస్కృత భాషల్లో



పండితులు. పాత్రికేయుడు, సీనియర్ జర్నలిస్ట్. 1972 నుండి 2005 వరకు విశాలాంధ్రలో సంపాదకుడిగా పనిచేశారు. ఆయన మూర్తీ భవించిన నిజాయితీ పరుడు. ఆయన వృత్తిలోనూ, వ్యక్తిగత జీవితంలోనూ ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. సాంప్రదాయక బ్రాహ్మణ కుటుంబంలో జన్మిం చారు. అయిదో ఏటి నుంచి ప్రబంధాలు, ప్రాచీన కావ్యాలు రామాయణ మహా భారతాలు చదివారు. ఆయనకు ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ నేర్పడానికి ముగ్గురు ఉపాధ్యాయులను నియ మించారు. సంస్కృతం నేర్చు కోవడానికి ఆయనను ఆంధ్ర ప్రాంతంలోని పొన్నూరు పంపించారు. వరంగల్ జిల్లా పాలకుర్తి మండలం శాతా పురం గ్రామంలో జన్మించిన రాఘవాచారి సికింద్రాబాద్ సమీపంలోని లాలాగూడ రైల్వే పాఠశాలలో 11వ ఏట అయిదో తరగతిలో చేరారు. 1953 నుంచి విశాలాంధ్ర చదవడం ప్రారంభించారు. నిజాం కళాశాలలో పి.యు.సి.లో చేరి, ఉస్మానియా విశ్వవిద్యాలయం 6వ ర్యాంకు సాధించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం ఇంజనీరింగ్ కాలేజీలో చేరారు.కానీ ఇంజనీరింగు రెండో సంవత్సరంలోకి వచ్చేటప్పటికి ఆయనకు చదువు మీద ఆసక్తి తగ్గింది. వరంగల్ వెళ్లి బీఎస్సీలో చేరారు. కమ్యూనిస్టు పార్టీ అనుబంధ విద్యార్థి సంఘంలో చేరారు. కళాశాల విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేసి అద్భుతమైన మెజారిటీతో గెలిచారు. పట్టభద్రుడైన తరువాత హైదరాబాద్ వచ్చి న్యాయశాస్త్రం చదివారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ప్రతినిధిగా లా కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్ష స్థానానికి పోటీ చేశారు. అప్పుడు విశ్వ విద్యాలయంలో ఎం.ఎ. ఇంగ్లిష్ చదువుతున్న ఎస్. జైపాల్ రెడ్డి వంటి వారు తీవ్రమైన వ్యతిరేక ప్రచారం చేసినా రాఘవాచారి అఖండ విజయం సాధించారు. న్యాయ శాస్త్రంలో పట్ట భద్రుడైన తరువాత ఎల్.ఎల్.ఎం. చేశారు. 1969–71 మధ్య ఆయన ఢిల్లీ నుంచి వెలువడే వామపక్ష అనుకూల ఇంగ్లీష్ పత్రిక విలేకరిగా పని చేశారు. 1971లో ఆయన విజయవాడ వెళ్లి విశాలాంధ్రలో చేరారు. కొద్ది కాలానికే ఆ పత్రికకు సంపాదకుల య్యారు. 28 ఏళ్ల సుదీర్ఘ కాలం విశాలాంధ్ర సంపాదకులుగా ఉన్నారు. ఆయన సంపాదకీయాలు సూటిగా, స్పష్టంగా ఉండేవి. స్పష్టత, సంక్షిప్తత ఆయన శైలి. 'తెలుగు పత్రిక పరిణామం – ప్రయోగాలు – ప్రయోజనం' అన్న వ్యాసంలో తెలుగు పత్రికా రంగంలో వాడే భాషా ప్రామాణీకరణ జరగలేదని విచారం వ్యక్తం చేశారు. విజయ వాడ, ఇతర ప్రాంతాల.లోనూ ఉపన్యాసకుడిగా ఆయనను ఆహ్వానించే వారు. ఆయన మాటల్లో అడుగడుగునా వ్యంగ్యం తొణికిస లాడేది. ఆయన గొప్పవాడిగా కనిపించే ప్రయత్నం ఎన్నడూ చేయలేదు. మేధావిగా ఆయనకు ఎంత గుర్తింపు ఉన్నా ఎనిమిది పదుల వయసు నిండి నాకా, ఆయనతో మాట్లాడిన వారు ఎవరైనా ఆయన జ్ఞాన విస్తృతి చూసి ముచ్చట పడేవారు. నిబద్ధత కలిగి, విలువలకు జీవితాంతం కట్టుబడిన కమ్యూనిస్టుగా విజ్ఞానఖనిగా రాఘవాచారి పేరు గాంచారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా విద్యార్థి ఉద్యమానికి ఆయన అందించిన సేవలు ఎనలేనివి. 30 ఏళ్ల పాటు విశాలాంధ్ర సంపాదకులుగా బాధ్యతలు నిర్వర్తించిన రాఘవాచారి, సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా, సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ సభ్యులుగా సేవలందించారు.

1972లో విశాలాంధ్ర ఎడిటర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాఘవాచారి 2005 వరకు కొనసాగారు. రాఘవాచారి, హైదరా బాదులోని ఒక హాస్పిటల్‌లో చికిత్సపొందుతూ 2019, అక్టోబరు 28వ తేది తెల్లవారు జామున మరణించారు. తెలుగు పత్రికా రంగానికి ఆయన చేసిన సేవనుతెలుగు ప్రజలు ఎప్పుడూ గుర్తించుకునే, ఉదాత్తమైన వ్యక్తిత్వం ఉన్న రాఘవాచారి నిస్సందేహంగా మేధావి.



–ఆర్కె సంగనభట్ల
9440595494

# ప్రపంచం ముంగిట అణుభయాలు

## రష్యా విన్యాసాలతో పొంచివున్న ప్రమాదం

## అణు యుద్ధం రాకుండా రష్యాను నిలువరించాలి

**న్యూఢిల్లీ,అక్టోబర్27:** ఇప్పటికే రష్యా దుందుడుకు చర్యల కారణంగా.. ఉక్రెయిన్‌పై చేస్తున్న యుద్ధం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నం అవుతోంది. అందుకు బ్రిటన్ కూడా మినహాయింపు కాదు. ఉక్రెయిన్ యుద్ధంతో బ్రిటన్ భారీగా దెబ్బతింది. దాదాపు 9 నెలలుగా సాగుతున్న యుద్ధంతో అన్ని దేశాలు ఎంతోకొంత నష్టపోయాయి. ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది. సరకు రవాణాకు విఘాతం కలిగింది. చమురు ధరలు ఆకాశాన్ని అంటాయి. కరోనాతో విలయం పొందిన ప్రపంచం కోలు



కుంటున్న దశలో రష్యా దుందుడుకు చర్యలు ప్రపంచాన్ని అగాథంలోకి నెట్టాయి. ఈ తరుణంలో అణువిన్యాసంతో రష్యా మరింత ఆందోళనకు గురి చేస్తోంది. అణు విన్యాసాలను రష్యా అధినేత పుతిన్ స్వయంగా వీక్షించడం, రష్యాచర్యలను రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేయడమూ జరిగింది.

యుద్ధంరాకూడదు కానీ, వస్తే కనుక అది ఏ స్థాయికి చేరుతుందో, ఎలా ముగుస్తుందో ఊహించడం కష్టం. ఉక్రెయిన్ లోకి రష్యా చొరబడినప్పుడు అది ఇంతకాలం సాగుతుందని ఎవరూ అనుకోలేదు. అయితే ఉక్రెయిన్ మాత్రం రష్యా ఎత్తులను చిత్తుచిత్తు చేసింది. ఇందుకు ఉక్రెయిన్ బలంకంటే దాని వెనుక ఉన్న శక్తుల సహకారం కారణమన్నది ప్రత్యేకంగా చెప్పుకోనక్కరలేదు. పుతిన్ అవమానాన్ని తట్టుకోలేక మరింత తీవ్ర విధ్వంసానికి, మానవహననానికీ ఒడిగడుతున్నారు. దాదాపుగా 9 నెలలుగా సాగుతున్న ఈ యుద్ధం చూస్తుండగానే ఏ పక్షమూ వెనక్కు తగ్గడం లేదన్నది తేలింది. అమెరికా రష్యాల ప్రచ్ఛన్నయుద్ధం ప్రత్యక్షయుద్ధంగా మారే ప్రమాదం కనిపిస్తున్నది.అగ్రదేశాలను ఇప్పుడే ఆపకపోతే, అణ్వాయుధాల ప్రయోగానికి సంబంధించిన ఈ హెచ్చరికలు, హూంకరింపుల దశకూడా దాటి, లక్షలాదిమందిని పొట్టనబెట్టుకొనే పరిస్థితి రావచ్చు. నన్ను రెచ్చగొట్టకండి అని పుతిన్ అంటున్నకొద్దీ పాశ్చాత్యదేశాల చర్యలు హద్దులు దాటిపోతున్నాయి. 2014లో తాను ఆక్రమించుకున్న క్రిమియా జోలికి రావద్దన్న రష్యా హెచ్చరికనూ ఖాతరుచేయలేదు. రష్యా, క్రిమియాలను కలుపుతున్న ఏకైక మార్గం పుతిన్ 70వ జన్మదినం మర్నాడే అక్టోబర్ 8న భారీ పేలుళ్ళతో ధ్వంసమైంది. క్రిమియా ద్వీపకల్పాన్ని రష్యాకు కలిపే ఈ రైలు రోడ్డు మార్గాన్ని భారీ ఖర్చుతో 2018లో పుతిన్ నిర్మించుకున్నారు. క్రిమియా మీద మీ చేయిపడితే, నేను కఠిననిర్ణయం తీసుకోవాల్సిన ఘడియ సమీపించి నట్టేనని పుతిన్ హెచ్చరించిన నేపథ్యంలో, క్రిమియా ఆక్రమణకు ప్రతీకగా ఉన్న ఈ మార్గాన్ని ధ్వంసం చేయడం రష్యాను రెచ్చగొట్టడమే. దీనికి ప్రతీకారంగా, ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన కొత్త సైనిక కమాండర్ నేతృత్వంలో రష్యా మొన్న రెండురోజుల పాటు ఉక్రెయిన్ రాజధాని సహా చాలా నగరాలపై భీకరమైన దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో అనేకమంది ప్రాణాలు కోల్పోయారు, వందలమంది గాయపడ్డారు. రష్యాను అడ్డుకునే ప్రయత్నంలో ఉక్రెయిన్‌కు సైనిక సాయం చేయడంలో అమెరికా అత్యుత్సాహం చూపుతోంది. ఇందుకు ప్రతీకారంగా రష్యా ఇంకా రెచ్చిపోతున్నది. అణుయుద్ధం బూచిని చూపుతోంది. భారీ విధ్వంసకర ఆయుధాల మోహరింపుతో, మరిన్ని కఠినమైన ఆంక్షలతో రష్యాను చావుదెబ్బతీయగలమని అమెరికా, దాని మిత్రదేశాలు అనుకుంటూంటే, పౌరులను చంపడం ద్వారా, యూరప్‌కు చమురు, గ్యాస్ సరఫరాలను నిలిపివేయడం ద్వారా రష్యా ప్రతీకారం తీర్చుకుంటోంది. పెరుగుతున్న ఈ ఉద్రిక్తతల వల్ల, అరవైయేళ్ళ తరువాత, ప్రపంచం అణ్వస్త్ర మహాసంగ్రామానికి అతిదగ్గరకు చేరిందంటూ అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఓ హెచ్చరిక చేశారు. దీనికి తగ్గట్లుగా రష్యా విన్యాసాలు చేస్తోంది. అయితే ప్రస్తుత యుద్ధ పరిస్థితి నిలువరించడానికి ఏ దేఊశం కూడా గట్టిగా ప్రయత్నించడం లేదు. ప్రపంచ ఆర్థికవ్యవస్థ కుప్పకూలబోతున్నదన్న ఐఎంఎఫ్ హెచ్చరికల నేపథ్యంలోనైనా తటస్థదేశాలూ, కూటములు తక్షణం పూనుకుంటే తప్ప అణు ప్రమాదం నుంచి ప్రపంచం బయటపడలేదు. వెంటనే అన్ని దేశాలు ముందుగా యుద్ధ నివారణ చర్యలకు పూనుకోవాలి.

# గుజరాత్‌లో ఎన్నికలకు ముందే బదిలీలు

## ఇసి ఆదేశాలతో 900 మంది అధికారుల బదిలీ

**న్యూఢిల్లీ,అక్టోబర్27:** గుజరాత్ శాసన సభ ఎన్నికలు త్వరలో జరగనున్న తరుణంలో కేంద్ర ఎన్నికల కమిషన్ ఆ రాష్ట్రంలోని సుమారు 900 మంది అధికారులను బదిలీ చేసింది. ఈసీ ఆదేశాల మేరకు వివిధ గ్రేడ్లు, సర్వీసులలో పని చేస్తున్న అధికారులను బదిలీ చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈసీకి సమాచారం ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా తెలిపింది. ఈసీ ఈ నెల 21న గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కి లేఖలు రాసింది. అధికారుల బదిలీ గడువు ముగిసిన తర్వాత వారి బదిలీలకు సంబంధించిన ఆదేశాలను పాటించినట్లుగా తెలిపే నివేదికలను సమర్పించాలని కోరింది. మిగిలిన 51 మంది అధికారులను తమ తమ ప్రధాన కార్యాలయాల్లో రిపోర్ట్ చేయాలని కోరాలని తెలిపింది. వీరిలో ఆరుగురు సీనియర్ ఐపీఎస్ అధికారులు కూడా ఉన్నారు. గురువారం నాటికి ఈ నివేదికలను సమర్పించాలని ఆదేశించింది. 182 స్థానాలున్న గుజరాత్ శాసన సభ ఎన్నికల షెడ్యూలును ఈసీ ప్రకటించవలసి ఉంది.




68 స్థానాలున్న హిమాచల్ ప్రదేశ్ శాసన సభ ఎన్నికలు నవంబరు 12న జరుగుతాయి, ఫలితాలను డిసెంబరు 8న ప్రకటిస్తారు.

# నలుగురు ఎమ్మెల్యేలకు ప్రలోభాలు

## రోహిత్ రెడ్డి ఫిర్యాదుతో కేసు నమోదు

## ముగ్గురు వ్యక్తులపై సైబరాబాద్ పోలీసుల కేసు

## ముగ్గురిని వేర్వేరు చోట్ల విచారిస్తున్న పోలీసులు

**హైదరాబాద్,అక్టోబర్27:** టీఆర్ఎస్‌కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలను లంచంతో ప్రలోభ పెట్టారంటూ వచ్చిన ఆరోపణల కారణంగా ముగ్గురు వ్యక్తులపై మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదయ్యాయి. ఫరీదాబాద్ కు చెందిన రామచంద్రభారతి, తిరుపతికి చెందిన వెంకటనాథ సింహయాజి, హైదరాబాద్కు చెందిన వ్యాపారి నందకుమార్ అనే వ్యక్తులపై ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఫిర్యాదుతో మొయినాబాద్ పోలీసులు కేసులు నమోదు చేశారు.

వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. తాము బీజేపీలో చేరాలంటూ రూ. 100 కోట్ల డీలింగ్ జరిగిందని, మిగతా ఎమ్మెల్యేలను కూడా తీసుకువస్తే రూ. 50కోట్లు ఇస్తామని ఆఫర్ చేశారంటూ ముగ్గురిపై ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. బీజేపీలో చేరాలని తనపై ముగ్గురు ఒత్తిడి తెచ్చారని, డీలింగ్ లో భాగంగానే వాళ్లు తన ఫామ్ హౌస్ కు వచ్చారని పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలుస్తోంది. కేసులు నమోదైన ముగ్గురిని రాజేంద్రనగర్ లోని ఉప్పర్ పల్లి మెట్రోపాలిటన్ కోర్టులో పోలీసులు హాజరుపర్చనున్నారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన అధికార పార్టీ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో అరెస్ట్ చేసిన ముగ్గురు నిందితులను పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

ఆ ముగ్గురిని పోలీస్ అధికారులు రహస్య ప్రాంతాల్లో ఉంచి విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేల బేరసారాల వెనుక ఎవరున్నారనే విషయాన్ని పోలీసులు కూపీ లాగుతున్నారు. ముగ్గురు నిందితుల ఫోన్లను స్వాధీనం చేసుకొని వాటిని విశ్లేషిస్తున్నారు. నిందితుల నుంచి వివరాలు సేకరించిన తర్వాత కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉంది. ఎమ్మెల్యేల కొనుగోలు కోసం ప్రలోభాలకు గురిచేయడం, బేరసారాలకు పాల్పడడం లాంటి సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేయనున్నారు. మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అజిత్ నగర్‌లో ఉన్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌజ్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ క్రమంలో మోయినాబాద్ పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు కేసు నమోదు చేసారు.

# ఢిల్లీలో తుగ్లక్ పాలన.. తెలంగాణలో నిజాం పాలన

### విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ నేత జైరాం రమేశ్

**న్యూఢిల్లీ,అక్టోబర్27:** ఢిల్లీలో తుగ్లక్ పాలన.. తెలంగాణలో నిజాం పాలన కొనసాగుతోందని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ విమర్శించారు. బీజేపీ ధన రాజకీయాలను పెంచిపోషిస్తోందని ఆరోపించారు. ఆడియో కాల్ వ్యవహారంలో కోమటిరెడ్డికి నోటీసులు జారీ చేశారని.. ఆయన వివరణ తర్వాత ఏఐసీసీ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.



దేశంలో కాంగ్రెస్ లేని ప్రత్యామ్నాయానికి అవకాశమే లేదన్నారు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడమే భారత్ జోడో యాత్ర లక్ష్యమన్నారు. భారత్ జోడో యాత్ర ఎన్నికల జిమ్మిక్కు కాదన్నారు. ఎన్నికలకంటే ప్రజల్లోకి వెళ్లటమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని చెప్పారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తిరిగి ప్రారంభమైంది. మూడు రోజుల విరామం అనంతరం మక్తల్ నుంచి భారత్ జోడో యాత్ర కొనసాగిస్తున్నారు. 167వ నెంబర్ రహదారిపై 27 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగనుంది. గుమ్మకుల క్రాస్ రోడ్ వద్ద రాహుల్ కార్నర్ మీటింగ్ నిర్వహించనున్నారు. మరికల్ మండలం ఎలిగండ్ల వద్ద రాత్రికి బస చేయనున్నారు.

# ప్రభుత్వాలను కూల్చడమే బిజెపి పని

### ప్రచారంలో మండిపడ్డ మంత్రి తలసాని

**నల్లగొండ,అక్టోబర్27(ప్రజామంటలు):** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం ఆరోపించారు. అందుకే టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కార్యక్రమాలకు పూనుకుందని అన్నారు. మునుగోడ్ నియోజకవర్గ పరిధిలోని నాంపల్లిలో మంత్రి



తలసాని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చడమే బిజెపి లక్ష్యమా? ఆయన ప్రశ్నించారు. మహారాష్ట్ర, గోవా సహా పలు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూల్చిన దుర్మార్గపు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్నారు. తెలంగాణలో ఎంఎల్ఏలను కొనుగోలు చేయాలని ప్రయత్నించి అడ్డంగా దొరికారని చెప్పారు. ఒక్కో ఎంఎల్ఏకు 100 కోట్లు ఆశ చూపారని వెల్లడించారు. ఇన్ని కోట్ల నిధులు ఎక్కడి నుండి వస్తున్నాయో నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి వ్యవహరిస్తున్న తీరును ప్రజలు అసహించుకుంటున్నారని పేర్కొన్నారు. ఇక నైనా రాజ్యాంగాన్ని గౌరవించి తమ పద్ధతిని మార్చుకోవాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు.

# యూపిలో ఘోర రోడ్డు ప్రమాదం

### విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు

### చిన్నారి సహా ఐదుగురు దుర్మరణం

**ప్రయాగ్‌రాజ్,అక్టోబర్27(ప్రజామంటలు):** ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గురువారం ఉదయం వింధ్యాచల్ ఆలయానికి ప్రయాణిస్తున్న




కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో నలుగురు మహిళలు, ఒక చిన్నారి సహా ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. హండియా టోల్‌ప్లాజా సమీపంలో వేగంగా వెళుతున్న కారు అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. బాధితులు తమ టవేరా కారులో వింధ్యాచల్ ఆలయ దర్శనానికి వెళుతున్నారు. ఈ ప్రమాదంలో మరో ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా, వారిని వైద్య చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న హాండియా సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్, సర్కిల్ ఆఫీసర్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం పంపించారు. మృతులను రేఖ (45), రేఖ (32), కృష్ణదేవి (70), కవిత (36), ఏడాది వయసున్న కుమారి ఓజస్ గా గుర్తించారు. గాయపడిన ఉమేష్, అతని భార్య ప్రియ, వారి కుమార్తె గోటు (12), 26 ఏళ్ల రిషబ్, డ్రైవర్ ఇర్షాద్‌లు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని అధికారులు తెలిపారు. మరోవైపు ఈ ఘటనపై ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ విచారం వ్యక్తం చేస్తూ ఘటనాస్థలికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# కోయంబత్తూరు కారు పేలుడు

### కేసులో మరో వ్యక్తి అరెస్ట్

**కొయంబత్తూర్,అక్టోబర్27(ప్రజామంటలు):** జరిగిన కొయంబత్తూర్ కారు పేలుడు ఘటనలో మరో వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. విన్సెంట్ రోడ్డులోని కె. అఫ్సర్ ఖాన్(28)ను బుధవారం రాత్రి అరెస్టు చేశారు.



కొట్టయిమేడు వద్దనున్న సంగమేశ్వరర్ మందిరం ముందు జరిగిన కారు పేలుడులో చనిపోయిన జమీశ ముబైన్ బంధువే ఈ అఫ్సర్ ఖాన్. అతడు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ద్వారా పేలుడు పదార్థాలను(పొటాషియం నైట్రేట్, అల్యూమినియం పౌడర్, సల్ఫర్, చార్‌కోల్) సేకరించినట్లు పోలీసులు తెలిపారు. కారు పేలుడు కేసులో పోలీసులు ఇప్పటికే ఐదుగురిని అరెస్టు చేశారు. వారిని 120బి, 153ఏ, చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం సెక్షన్లు 16, 18 కింద వారిపై కేసులు పెట్టారు. ఇదిలావుండగా ఈ కారు పేలుడు కేసును కొయంబత్తూర్ సిటీ పోలీసుల నుంచి ఎన్ఐఏ అధికారులు తీసుకోబోతున్నట్లు అబిజ్ఞవర్గాల బోగట్టా.

# దొంగలను ఎదరించి తరిమిన మహిళ

### గాయాలైన యువతికి ఆస్పత్రిలో చికిత్స

**విశాఖపట్నం,అక్టోబర్27(ప్రజామంటలు):** ఓ మహిళరాత్రి తన ఇంట్లోకి ప్రవేశించిన నలుగురు దొంగలను తరిమికొట్టింది. ఈ ఘటన విశాఖపట్నం జిల్లా పెందుర్తి నియోజకవర్గం చీమలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రిటైర్డ్ ఉద్యోగి ఆళ్ల అప్పారావు తన భార్య లలిత కుమారి, ఇద్దరు కుమారులు చెరువుగట్టు సమీపంలో నివసిస్తున్నారు. ఆయన కుమారుడు అవినాష్‌కి లావణ్యతో ఇటీవల వివాహం జరిగింది. మంగళవారం రాత్రి అవినాష్ డ్యూటీకి వెళ్లాడు. కుటుంబ సభ్యులంతా ఓ గదిలో, లావణ్య మరో గదిలో నిద్రిస్తున్నారు. అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో దొంగలు కిటికీ గ్రిల్ తొలగించి ఇంట్లోకి ప్రవేశించారు. కుటుంబసభ్యులు నిద్రిస్తున్న ఆరుబయట గదికి బోల్ట్ వేసి లావణ్య గది తలుపులు పగులగొట్టి వస్తువులను దొంగిలించేందుకు ప్రయత్నించారు. డోర్ పగలగొట్టిన శబ్దానికి లావణ్య లేచింది. ఆమె వారిని ఆపడానికి ప్రయత్నించింది. దుండగులు ఆమెను పలుచోట్ల కత్తితో పొడిచి పరారయ్యారు. రక్తస్రావమైన గాయాలతో లావణ్య తన అత్తమామల గది తలుపులు తెరిచింది. ప్రస్తుతం ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# తెలంగాణలో పంట కొనుగోళ్లకు అంతా సిద్ధం

(శ్రీనర్సన్)

**జగిత్యాల అక్టోబర్ 27(ప్రజా మంటలుబ్యూరో):** తెలంగాణ రాష్ట్రంలో వర్షకాలం తాలూకు వంటల కొనుగోళ్లకు ప్రభుత్వం అంతా సిద్ధం చేసింది ముఖ్యంగా ధాన్యం పంట గురించి ప్రభుత్వ న్యాయ పోరాటం చేసింది. తొలుత అక్టోబర్ 22 నుంచే పంటల కొనుగోలు ప్రారంభమవుతుందని ప్రభుత్వం ప్రకటించినా, మునుగోడు ఎన్నిక వల్ల, ఇంకా వరి ధాన్యం కోతలు కానందున మార్కెట్లో పంటల కొనుగోలు అంతగాఊపందుకోలేదు. కాకపోతే ప్రభుత్వం కొనుగోలుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేసినట్టు మంత్రి గంగుల కమలాకర్, వ్యవసాయ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రకటించారు.



వర్షకాలంలో రాష్ట్రంలో రికార్డు స్థాయిలో దాదాపు కోటిన్నర క్వింటాళ్ల వరి ధాన్యం రానున్నదని అంచనా వేయడం జరిగింది ఇందుకోసం రాష్ట్రస్థాయిలో 7,100 కొనుగోలు కేంద్రాలు, అవసరమైన చోట మరో వంద కేంద్రాలు ఎక్కువ చేసి ధాన్యం కొనుగోలు చేస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ప్రకటించారు. జగిత్యాల జిల్లాలో 322 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలో ఐకెపి మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు మరియు పౌరసరఫరాల శాఖ ద్వారా ధాన్యం మరియు ఇతర పంటల కొనుగోళ్లు జరుగుతాయి మంత్రి గంగుల కమలాకర్ ఈ సంవత్సరం 60 40 లక్షల ఎకరాల్లో వరి 50 లక్షల ఎకరాల్లో ఐదున్నర లక్షల ఎకరాల్లో కంది 4 లక్షల 30 వేల ఎకరాల్లో సోయాబీన్ పంటలు వేయడం జరిగింది.

ధాన్యం పంట ఏ గ్రేడ్ ధాన్యంకు 2060 రూపాయలు, రూపాయలు బి గ్రేడ్ ధాన్యంకు రూ. 2040ల మద్దతు ధర ప్రకటించారు. రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల వ్యాపారులు రైతుల నుండి పంట కొనుగోలు అగ్రిమెంట్లు చేసుకుంటున్నారు. తెలంగాణలో గోధుమ పంటకు రూ. 2135 శనగ పంట కు 5335 ద్వారా వచ్చింది పత్తి గాన మద్దతు ధర రూ. 6386 నిర్ణయించబడింది. అదే ప్రస్తుతం అక్కడ జరిగిన కొనుగోలులో పత్తి పంట ధర ఎనిమిది వేలకు పైనే పలుకుతున్నది ఇదిలా ఉండగా పెద్దపల్లి జిల్లాలో రూ. 77254 ఎకరాల్లో అతి సాగింది దాదాపు 60 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా వేయడం జరిగింది రాష్ట్రంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలు జరుగుతున్నట్టు తెలిసింది

రాష్ట్రమంతటా ప్రభుత్వం ప్రకటించినట్లు 22వ తారీఖున పంటల కొనుగోలు ప్రారంభం కాలేదు. పంటల కొనుగోలు ప్రారంభం కావాలంటే ప్రజా ప్రతినిధులు రావాలని, ఇంకా అప్పుడే పంటల కొనుగోలు ప్రారంభం కాదని ఒక అధికారి ద్వారా తెలిసింది అయితే ప్రభుత్వం మాత్రం పంటల కొనుగోలుకు సంబంధించిన అవసర పరికరాలు గన్ని బ్యాగులు కాంటాలు టార్పాలిన్లు ఇతర వస్తువులను సిద్ధం చేసినట్టు అధికారులు తెలిపారు.

మరో వారం రోజుల్లో ధాన్యం తో పాటు, ఇతర పంటల కొనుగోలు స్పీడ్ అందుకునే అవకాశం ఉన్నది. అధికారికంగా, 22వ తారీఖున 12 చోట్ల ధాన్యం కొనుగోలు ప్రారంభం అయింది. జగిత్యాల జిల్లాలోని మెట్పల్లి డివిజన్లో మొక్కజొన్న పంట కొనుగోలు ప్రారంభమైంది రాష్ట్రస్థాయిలో అదిలాబాద్ జిల్లాలో సోయాబీన్ పంట ఒంగోలు కు సిద్ధంగా ఉన్నట్టు తెలిసింది. మార్కెట్లో ఇంకా కొనుగోలు ప్రారంభం కానందున రైతుల పంటలు ఇంట్లో పెట్టుకోలేక రోడ్లపై ఆరబోస్తున్న టు రైతుల ద్వారా వార్తలు అందుతున్నాయి.

అకాల వర్షాలు వస్తే తమ పంట పాడవుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. అందువల్ల మార్కెట్‌లో వెంటనే పంటల కొనుగోలు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు. కాగా బాన్సువాడ జిల్లాలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, నాగర్ కర్నూలు జిల్లాలో రాష్ట్ర వ్యవసాయ మంత్రి నిరంజన్ రెడ్డి పంటల కొనుగోలు లాంఛనంగా ప్రారంభించారు.

# మునుగోడులో బిజెపికి ఓటమి భయం

### అందుకే ఎమ్మెల్యేల కొనుగోళ్లకు బేరం

### రాజగోపాల్‌లాగా తమ ఎమ్మెల్యేలు అమ్ముడు పోరు

### ఇంటింటిప్రచారంలో మంత్రి శ్రీనివాసగౌడ్

**నల్లగొండ,అక్టోబర్27:** మునుగోడులో ఓడిపోతామనే భయంతో అధికార పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేల కొనుగోళ్లకు బీజేపీ



నాయకులు తెరతీశారని మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ప్రశాంతంగా నడుస్తున్న సర్కారును పడగొట్టాలని కుట్ర చేశారని, అందులో భాగంగానే ఒక్కో ఎమ్మెల్యేను రూ.100 కోట్లతో కొనాలని చూశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజగోపాల్ రెడ్డిలా తమ ఎమ్మెల్యేలు అమ్ముడుపోరని స్పష్టం చేశారు. మునుగోడు ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు కుట్రలు చేసిన బీజేపీ నేతల తీరును నిరసిస్తూ నల్ల చొక్కా ధరించి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అప్పుడు చంద్రబాబు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనాలని రేవంత్ రెడ్డి ద్వారా కుట్రలు చేసి దొరికి పోయారని, ఇప్పుడు బీజేపి నేతలు అదే చేయబోరని విమర్శించారు. మోదీ కూడా అచ్చం చంద్రబాబులానే రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేందుకు ప్రయత్నించి పట్టుబడ్డారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక్కో ఎమ్మెల్యేకు రూ. 100 కోట్లు ఇచ్చి కొనుగోలు చేయాలని చేసిన కుట్ర బట్టబయలు అవడంతో బీజేపీ నీచ రాజకీయం తేటతెల్లం అయ్యిందని తెలిపారు. కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని బీజేపీ కొనుగోలు చేసినట్లు తమ ఎమ్మెల్యేలను



ఎవరూ కొనలేరని మంత్రి పేర్కొన్నారు. అదాని, అంబానీలకు దేశాన్ని తాకట్టుపెట్టగా వచ్చిన సొమ్ముతో ఇలా ఎమ్మెల్యేలను కొనే కుట్రలు చేస్తున్నారని ÷రైయ్యారు. దేశంలో ప్రశ్నించే గొంతుకులను అణగదొక్కేందుకు కేంద్ర ప్రభుత్వం ఇలాంటి కుట్రలు చేస్తున్నదని.. సీఎం కేసీఆర్ ముందు బీజేపీ కుప్పిగంతులు సాగవని అన్నారు. దేవుళ్ల పేరిట యువతను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నా.. బీజేపీ నేతల బండారం బట్టబయలుకావడంతో వారు ఆ పార్టీకి దూరమవుతున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 70 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్న సర్కారు తమదని స్పష్టం చేశారు. ఆసరా పింఛన్లతో వృద్ధుల్లో భరోసా లభించిందన్నారు. తెలంగాణ వచ్చాక కరువు అనేదే లేదని అన్నం పెట్టే ప్రభుత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోవద్దని మంత్రి కోరారు.



# మోడీని ఎదరించే మొనగాడు మన కెసిఆర్

### అందుకే కుట్రలు చేసి ఎమమెల్యేల కొనుగోళ్లు

### బిజెపి తీరును ఎండగడుతూ కేంద్రం దిష్టిబొమ్మ దగ్ధం

### పార్టీ శ్రేణులతో కలసి నిరసన తెలిపిన మంత్రి వేముల

**నల్లగొండ,అక్టోబర్27:** ప్రధాని నరేంద్ర మోడీని,కేంద్ర హోం మంత్రి అమిత్ షాను ప్రశ్నించి,వారి అవినీతిని ఎండగట్టే దమ్మున్న



మొనగాడు సిఎం కెసిఆర్ ఒక్కరే అని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. చౌటుప్పల్ మండలం డి నాగారం గ్రామంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను స్థానిక టిఆర్ఎస్ శ్రేణులతో కలిసి దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. బీజేపీ ఆటలు తెలంగాణలో సాగవని హెచ్చరిస్తూ నినాదాలు చేశారు. తమ లాంటి కేసిఆర్ సైనికులను డబ్బులతో కొనలేరని తేల్చి చెప్పారు. దేశంలో కెసిఆర్ ఒక్కడే మోడీ,అమిత్ షా అవినీతిని ప్రశ్నిస్తున్నాడు కాబట్టే కెసిఆర్‌ను కట్టడి చేయడానికి ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రకు తెరలేపారని ధ్వజమెత్తారు. ప్రజల చేత ఎన్నుకోబడిన మహారాష్ట్ర, గోవా, మధ్యప్రదేశ్, కర్ణాటక ప్రభుత్వాలను అక్రమంగా కూలదోసారని మండిపడ్డారు. తమ కార్పొరేట్ మిత్రులకు 12 లక్షల కోట్లు బ్యాంకు రుణాలు మాఫీ చేసి, అక్రమంగా వచ్చిన సొమ్ముతో ఎమ్మెల్యేలను కొంటూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిగ్గులేకుండా రాజకీయ వికృత చర్యలకు పాల్పడుతున్న బీజేపీని దేశ వ్యాప్తంగా ప్రజలు చీత్కరిస్తున్నారని అన్నారు. మోడీ, అమిత్ షా భారతదేశం వారి జాగీర్ అయినట్టు వ్యవహరిస్తున్నారన్నారు. వారికి కేసిఆర్ దేశ రాజకీయాల్లోకి వస్తుంటే దేశ వ్యాప్తంగా ప్రజల్లో ఆదరణ పెరుగుతుంటే తట్టుకోలేక ఈ కుట్రకు పూనుకున్నారని మండిపడ్డారు. నలుగురు ఎమ్మెల్యేలను కొని ఇక్కడ ఏమో జరుగుతుందని తెలంగాణ ప్రజలను కన్ఫ్యూజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఒక్కో ఎమ్మెల్యేకు 100 కోట్లు కాంట్రాక్టులు ఇస్తామని ప్రలోభ పెట్టారని అన్ని ఆధారాలు ఉన్నాయని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్నాథ్ షిండే లను తయారు చేసి ప్రభుత్వాలను కూల దోసినట్టు తెలంగాణలో చేస్తామంటే? బిడ్డా మీ ఆటలు ఇక్కడ సాగవు? ఇది కేసిఆర్ అడ్డా అని హెచ్చరించారు. 18వేల కోట్లకు అమ్ముడుపోయి మునుగోడు ఉప ఎన్నిక తెచ్చిన రాజగోపాల్ రెడ్డి లాగా టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అమ్ముడుపోరన్నారు. మా ఎమ్మెల్యేలకు ఒక్కరికి వెయ్యి కోట్లు ఇచ్చినా అమ్ముడుపోరని వాళ్ళు నిఖార్సైన తెలంగాణ బిడ్డలు, కేసిఆర్ సైనికులని స్పష్టం చేశారు. బీజేపీ ప్రలోభాల కుట్రను బట్టబయలు చేసి యావత్ తెలంగాణ సమాజంతో శబాష్ అనిపించుకున్నారన్నారు.

# కోనరావుపేటలో తుపాకీ కలకలం

### కుటుంబ సభ్యులను కాల్చబోయిన వ్యక్తి

**సిరిసిల్ల,అక్టోబర్27:** జిల్లాలోని కోనరావుపేటలో తుపాకీ కలకలం సృష్టించింది. మండలంలోని బావుసాయిపేటలో ఓ వ్యక్తి తుపాకీతో తన కుటుంబ సభ్యులను కాల్చడానికి ప్రయత్నించాడు. బావుసాయి పేటకు చెందిన నేవూరి హనుమంతు.. తన కుటుంబ సభ్యులతో వాగ్వాదానికి దిగాడు. మాటామాటా పెరగడంతో అదికాస్తా గొడవకు దారితీసింది. దీంతో కోపొద్రిక్తుడైన హనుమంతు తన వద్ద ఉన్న తుపాకీ తీసి కాల్పులు జరపడానికి యత్నించాడు. భయాందోళనకు గురైన వారు ప్రాణాలు అరచేతపెట్టుకుని బయటకు పరుగులు తీశారు. కాగా, హనుమంతు గతంలో జనశక్తి సానుభూతి పరుడిగా పనిచేశాడు. జనశక్తి డంపు చేసే ఆయుధాల్లో ఒక ఆయుధాన్ని అతడు దాచుకున్నట్లు సమాచారం. అయితే కుటుంబ సభ్యులు అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు.

# పోలీసుల అదుపులో రోహిత్ రెడ్డి ఫామ్ హౌజ్

### ఫామ్‌హౌజ్‌లో డబ్బుకోసం ముమ్మరంగా గాలింపు

**హైదరాబాద్,అక్టోబర్27:** టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. అధికార పార్టీ ఎమ్మెల్యేల ప్రలోభాలకు వేదికైన మొయినాబాద్ ఫామ్‌హౌస్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఇప్పటికే ముగ్గురు నిందితులను తమ అదుపులోకి తసుకున్న పోలీసులు ఫామ్‌హౌస్‌నులో తనిఖీలు చేపట్టారు. శంషాబాద్ డీసీపీ జగదీశ్వర్ రెడ్డి అక్కడికి చేరుకుని కేసు పూర్వాపరాలను పరిశీలిస్తున్నారు. నిందితులు డబ్బులను ఇంకా ఎక్కడైనా దాచారా అనే కోణంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానం కలిగిన ప్రతిచోటును క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. కాగా, ముగ్గురు నిందితులను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఎమ్మెల్యేల బేరసారాల వెనుక ఎవరున్నారనే అంశంపై ఆరాతీస్తున్నారు. ఇప్పటికే వారి సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఫోన్లలో ఎవరెవరితో మాట్లాడారన్న అంశంపై విచారణ చేస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తివివరాలను సేకరించి వారిని కోర్టులో హాజరుపర్చనున్నారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఫిర్యాదుతో స్వామీజీ, నందు, సతీశ్‌లపై మొయినాబాద్ పోలీసులు.. ప్రివెన్షన్ ఆఫ్ కరెప్షన్ చట్టం 8, సెక్షన్ 120బీ కింద కేసు నమోదుచేశారు. బీజేపీలో చేరేందుకు రూ.100 కోట్లు డీలింగ్ నడిపినట్లు రోహిత్ రెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎమ్మెల్యేలను తీసుకొస్తే రూ.50 కోట్లు ఇస్తామని ప్రలోభాలకు గురిచేశారని, స్వామీజీ, నందు, సతీశ్ కలిసి తనను బీజేపీలో చేరాలని ఒత్తిడి తెచ్చినట్లు వెల్లడించారు. డీలింగ్‌లో భాగంగా తన ఫామ్‌హౌస్‌కు వచ్చారని అందులో తెలిపారు.

టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు కోసం హైదరాబాద్‌కు వచ్చిన బీజేపీ బ్రోకర్లు రెడ్‌హ్యాండెడ్‌గా, డబ్బు సంచులతో సహా పోలీసులకు దొరికిపోవడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. తెలంగాణలోనైతే ఇది ప్రజలను విస్మయానికి గురి చేసింది. ఒక్క ఓటు తక్కువై ప్రభుత్వాన్నే వదులుకున్న వాజ్‌పేయి బీజేపీకి, రాష్ట్రాల వారీగా ఎమ్మెల్యేలను కొని ప్రభుత్వాలు కూలుస్తున్న మోదీ బీజేపీకి ఎంత తేడాఅని రాజకీయ పరిశీలకులు విస్తుపోతున్నారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో మంతనాలు జరిపిన ఈ వ్యక్తులు ఎవరు అని ఆరా తీసినప్పుడు ఆసక్తికర విషయాలు బయటపడ్డాయి. ఈ ఎపిసోడ్‌లో రామచంద్రభారతి కీలకమైన వ్యక్తి అని చెప్తున్నారు. స్వామీజీగా పేరున్న ఈయన బీజేపీ పరివారంలో అతి ముఖ్యుడు. కేంద్ర అధికార నడవాల్లో ఆయనకు తరచూ కనిపిస్తుంటారని, స్వేచ్ఛగా తిరుగుతుంటారనీ, ఆయనను ఎవరూ అడ్డుకోరని రాజకీయ వర్గాలు



తెలిపాయి. కేంద్రంలో కీలక హోదాలో ఉండి, బీజేపీలో నంబర్- 2 గా చక్రం తిప్పుతున్న ప్రముఖుడికి రామచంద్ర భారతి అత్యంత సన్నిహితుడని, కుడి భుజంలాంటి వాడని ఢిల్లీ వర్గాలు తెలిపాయి. పోలీసుల సమాచారం చెప్పిన దాని ప్రకారం ఆయన స్వస్థలం ఫరీదాబాద్. ఉత్తర కాశీలో ఉన్న కపిలాశ్రమానికి ఆయన అధిపతి. ఈ కుట్రలో పాలు పంచుకున్న మరో స్వామీజీ పేరు వెంకటనాథ సింహయాజి. తిరుపతిలోనూ, కడపలోనూ మంత్రరాజ మఠం పేరుతో ఆయనకు ఆశ్రమాలున్నాయి. ఈ ఇద్దరు స్వామీజీల వద్దకూ కేంద్ర, రాష్ట్ర బీజేపీ ప్రముఖులంతా తరచూ వచ్చి వెళ్తున్నట్టు ఫొటో సాక్ష్యాలున్నాయి. ఇక మూడో వ్యక్తి నందు హైదరాబాద్‌కు చెందిన వ్యాపారి. బీజేపీ వర్గాలకు సన్నిహితుడు. ఆయన హోటల్‌ను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. బండి సంజయ్ తదితర బీజేపీ నేతలందరితోనూ నందు దిగిన ఫొటోలున్నాయి. టీఆర్ఎస్‌లో షిండేలను సృష్టిస్తామని, కేసీఆర్ ప్రభుత్వం పడిపోయే రోజు దగ్గర్లో ఉందని రాష్ట్ర బీజేపీ నేతలు గత కొన్ని రోజులుగా బహిరంగంగానే చెప్తున్నారు. బెంగాల్, మహారాష్ట్ర, బీహార్, ఢిల్లీ తదితర విపక్ష రాష్ట్రాల్లో జరుగుతున్న పరిణామాలను ముందే గమనించిన టీఆర్ఎస్ అధిష్ఠానం, బీజేపీ నేతల ప్రకటనలపై మొదలే ఓ కన్నేసి ఉంచింది. ఈ క్రమంలోనే.. బీజేపీ బ్రోకర్లు టీఆర్ఎస్ నేతలను సంప్రదిస్తున్న సంగతి దృష్టికి వచ్చింది. ఈ పథకంలో భాగంగానే.. నలుగురు ఎమ్మెల్యేలతో బీజేపీ రాష్ట్ర అగ్రనాయకులు, ఢిల్లీకి చెందిన నాయకులు మాట్లాడినట్టు తెలిసింది. 'మీకు ఏమి కావాలన్నా మేం చూసుకుంటాం. పార్టీ మారండి' అంటూ వారు ఆశ పెడుతూ వచ్చారు. ఈ ఆఫర్లపై నలుగురు ఎమ్మెల్యేలు టీఆర్ఎస్ అగ్రనేతలకు సమాచారమిచ్చారు. పక్కా ప్రణాళికతో బీజేపీ నేతలను తాము పార్టీ మారుతామంటూ నమ్మించారు. అయినా బీజేపీ నేతలు ముందు జాగ్రత్తగా, తాము నేరుగా రంగంలోకి దిగకుండా స్వామీజీలకు బాధ్యతలు అప్పగించారు. స్వామీజీలైతే ఎవరికీ అనుమానం రాదన్నది వారి నమ్మకం. మరోవైపు ఒకరిద్దరు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో హైదరాబాద్‌కు చెందిన నందకుమార్ మాట్లాడుతూ వచ్చారు. దీపావళి తరువాత మంచి రోజు చూసి కలుద్దామని అందరూ అనుకున్నారు. బుధవారం మంచి రోజు అని, ఆ రోజు కలుద్దామని, స్వామీజీలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ముందే వేసుకున్న పథకంలో భాగంగా.. అజీజ్‌నగర్‌లో తనకు ఫామ్‌హౌజ్ ఉన్నదనీ, అక్కడ కలిస్తే ఎవరికీ తెల్వదనీ పైలట్ రోహిత్‌రెడ్డి వారిని నమ్మించారు. అనుకున్నట్టే బుధవారం సాయంత్రం నలుగురు ఎమ్మెల్యేలూ, నందు మొయినాబాద్‌లోని ప్రైవేట్ ఫామ్‌హౌస్‌కు చేరుకొన్నారు. ఇక రామచంద్ర భారతి ఢిల్లీ నుంచి విమానంలో హైదరాబాద్ వచ్చి, నేరుగా ఫామ్‌హౌజ్‌కు చేరుకోగా, సింహయాజి తిరుపతి నుంచి వచ్చారు.

### కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలకు చెందిన

# 40 మంది 'భాజపా లో చేరిక'

**బీర్పూర్ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** జగిత్యాల బిజెపి నియోజక వర్గ ఇంచార్జ్ ముదుగంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీర్పూర్ మండలం కమ్మునూర్ గ్రామానికి చెందిన 40 మంది యువకులు భారతీయ జనతా పార్టీ లో చేరిక ఈ సందర్భంగా



జగిత్యాల బిజెపి నియోజక వర్గ ఇంచార్జి ముదుగంటి రవీందర్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం అనేకమైన సంక్షేమ పథకాలు మోడీ ప్రభుత్వం ప్రవేశపెడుతుందన్నారు. సబ్ కా సత్ సబ్ కా వికాష్ అన్నారు. నరేంద్ర మోడీ ప్రధాని అయినప్పటి నుండి భారతదేశం అభివృద్ధిలో పయనంలో పయనిస్తుందన్నారు. రవీందర్ రెడ్డి వెంట జిల్లా కిషన్ మోర్చ కార్యవర్గ సభ్యులు కంది రమేష్, బీర్పూర్ దళిత మోర్చ అధ్యక్షులు నారపాక ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు ముమ్మడి శశిధర్, పర్వతం వెంకటేష్, సబ్బ దేవరాజు, ఎనగందుల బక్కన్న, బస నాగేంద్ర , లక్ష్మారెడ్డి సతీష్ , జ్ఞానేశ్వర్, అనిల్ మరియు యువత తదితరులున్నారు.

# 'నిప్పులవాగు' తెలంగాణ ఉద్యమ పాట

### సంకలనం, ఆవిష్కరణ కరపత్రం ఆవిష్కరణ

**జనగామ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** ఈనెల 30న హైద్రాబాద్ లో నిప్పులవాగు తెలంగాణ ఉద్యమపాట సంకలనం ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని జనగామ రచయితల సంఘం అధ్వర్యంలో జనగామ గ్రెయిన్ మార్కెట్ లో ఉన్న జరసం కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ప్రముఖ కవి అందెశ్రీ



సంపాదకత్వంలో వెలువడుతున్న ఈ సంకలనంలో 1400 తెలంగాణ ఉద్యమ పాటలు ప్రచురించారు. ఆదివారం హైదరాబాద్ లోని సుందరయ్య కళానిలయం ఆడిటోరియంలో ఈ సంకలనం ఆవిష్కరణ ఉంటుంది. జనగామ జిల్లా నుండి కవులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కవులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జరసం అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి, ప్రధాన కార్యదర్శి ఆకుల వేణుగోపాల్ రావు, తెలంగాణ సాహితీ జనగామ జిల్లా కన్వీనర్ సాంబరాజు యాదగిరి, జి. వై. గిరి పౌండేషన్, జనగామ జిల్లా చైర్మన్ జి. కృష్ణ, కవి హృదయం సాహిత్య వేదిక వ్యవస్థాపకులు పెట్లోజు సోమేశ్వరాచారి, శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, సంకటి బాలనర్సయ్య,శ్రీ కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ, అమిత్‌షాల దిష్టి బొమ్మ దగ్ధం

**కథలాపూర్ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** కథలాపూర్ మండలం కేంద్రంలో గురువారం టి ఆర్ ఎస్ పార్టీ అధ్వర్యంలో బస్టాండ్ అవర్ణలో మోడీ, అమిత్ షా ల దిష్టి బొమ్మను దగ్ధం చేశారు, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని



అస్థిరపరచడానికి టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలకు డబ్బులు ఎర చూపి కొనడానికి ప్రయత్నం చేయడం చాల నీచమైన చర్య అని, ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాలను కూలదొయ్యడానికి బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని మండల టిఆర్ఎస్ నాయకులు ఖండించారు. ఈ కార్యక్రములో ఏఎంసి చేర్మెన్ వర్ధినేని నాగేశ్వర్ రావు, వైస్ చైర్మన్ నాంపల్లి లింబాద్రి, మండల అద్యక్షుడు గడీల గంగప్రసాద్, వైస్ ఎంపీపీ గంద్ర కిరణ్ రావు, ఎంపీటీసీ బొడ్డు బాలు, దొప్పల హైమవతి జలేందర్, కోప్షన్ ఎండి రఫీ, సర్పంచులు జవిడి ప్రతాప్ రెడ్డి, పోతూ సిందుజ రాజశేఖర్, మాజీ మండల అధ్యక్షుడు కల్లెడ శంకర్, రమేష్ గడ్డం జీవన్ రెడ్డి, చెల్లపల్లి అంజయ్య, పానుగంటి గంగాధర్, రొక్కం హరీష్ రెడ్డి, ఎండి ఈర్ఫాన్, బాల్క సంజీవ్, మంచాల మహేష్, నల్ల గంగాధర్, కడారి స్వామి, శేఖర్, రాజేష్, వినోద్, శేఖర్, మహిళ నాయకురాలు తదితరులున్నారు.

### బిజెపి ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

# చేసిన టిఆర్ఎస్ నాయకులు

**చిగురుమామిడి సెప్టెంబర్ 27 (ప్రజామంటలు):** టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు ప్రయత్నించిన బిజెపి నీచ రాజకీయ కుట్రకు వ్యతిరేకంగా చిగురుమామిడి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద టిఆర్ఎస్ పార్టీ



ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్, పార్టీ సీనియర్ నాయకులు పన్యాల శ్యాంసుందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకట రమణారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా, ఎస్సీ సెల్ అధ్యక్షులు బెజ్జంకి అంజయ్య, ఉపాధ్యక్షులు దొబ్బల బాబు, సింగిల్ విండో డైరెక్టర్ తాళ్లపల్లి తిరుపతి, వార్డ్ సభ్యులు వంతడుపుల దిలీప్ కుమార్, పెసరి శ్రీనివాస్, పోటు మల్లారెడ్డి, దాసరి సాంబయ్య, జిల్లల సమ్మయ్య, సదాచారి తదితరులు పాల్గొన్నారు.

# మనలో మార్పు వచ్చేదెన్నడు....?

- భరతావని బాగుపడేదెన్నడు...?
- ఉపఎన్నిక వచ్చింది... అందులో తప్పు ఏం ఉంది..

ఒక పార్టీ నచ్చలేదు... లేదా ఆ పార్టీ వలన తనకు ఉపయోగం లేదు అని అనుకోని ఉండొచ్చు... లేదా పార్టీకే ఆ వ్యక్తి ఇష్టం లేకపోవచ్చు... కానీ వేరే పార్టీకి వెళ్ళాలి అనుకున్నప్పుడు పార్టీతరఫున గెలిచాడు కాబట్టి రాజీనామా చేసి వేరేపార్టీకి వెళ్లి ఓట్లు అడుగుతున్నాడు... ఇందులో తప్పు ఎం ఉంది... మిగితా నాయకుల మాదిరిగా ఒకపార్టీలో గెలిచి మరోపార్టీకి జంప్ అవల్లేదు కదా.. పార్టీలో చేర్చుకున్న నాయకులూ మీరు ఎం చేస్తారో ఎలా చేస్తారో చెప్పాలి. అనుక్షణం ఎదుటిపార్టీమీద నిందలు వేయడమేనా... నిందలు వేసేబదులు కోర్టుకు వెళ్లి మీ వద్ద ఉన్న సాక్ష్యాలను అందించవచ్చు ఆ పని చేయరు... మీకు ప్రజల ఓట్లు కావాలి.. ప్రజలకు డబ్బులు కావాలి... అంతే కాని ఊరు బాగుండాలి, మండలం బాగుండాలి, జిల్లా బాగుండాలి, రాష్ట్రము బాగుండాలి అనే ఆలోచన లేదు.. ఎవ్వరికి వారు డబ్బులు ఉన్నాయి అని పార్టీ పెట్టి ఎలక్షన్ పేరుతో ఖర్చు చేస్తూ డబ్బులను వృధా చేస్తున్నారు.. ఎందుకు వృధా చేయడం... ఆ డబ్బులతో ఎదో ఒక్క ఊరిని మార్చే ప్రయత్నం చేయొచ్చు కదా.. అలా చేయరు.. చేస్తే ప్రజలకు లాభం.. ప్రచారం చేసుకుంటే సొంత పైశాచిక ఆనందం... మరికొందరు కులాలమీద రాజకీయం.. ఇంకా ఎన్ని సంవత్సరాలు కులాల మీద రాజకీయం చేస్తారు.. కులాల మీద రాజకీయం చేయడం అంటే భవిష్యత్ తరాల మనస్సులో విష బీజాలు నాటడమే.. మరో గమ్మతైనా విషయం ఒక అసెంబ్లీ స్థానంలో గెలుపు కోసం ఎన్నికల సమయంలో అన్ని నియోజకవర్గాల మంత్రులు, శాసన సభ్యులు వాళ్ళ నియోజకవర్గాలను వదిలేసి ఒకే స్థానంలో ఉండడం ఎంతవరకు సమంజసము. మీరు అక్కడ తిరిగే సమయం మీ నియోజకవర్గంలో ఉన్న సమస్యల మీద తిరిగి ఉంటే మీ నియోజకవర్గంలో సగం సమస్యలు తీరేవి. మీరు ఇంటిఇంటికి వెళ్తున్నారు కదా.. మరి మీ నియోజకవర్గంలో గెలిచాక ఇలానే ఇంటింటికి తిరిగారా ? వాళ్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చారా ? మీ నియోజక వర్గం సమస్యలు తీర్చారా ? ఇప్పటికే రాష్ట్రంలో ఏ కార్యాలయం ఎక్కడ ఉందో తెలియని స్థితిలో ఉన్నారు, లక్షల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయి. క్రమ బద్దంగా అన్ని సమస్యలకు పరిష్కారం చేయించాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు సంవత్సరాల నుంచి వాయిదాలు వేస్తున్నారు. చిన్న ఉదాహరణ : ఒక వృద్ధుడు రెండు సంవత్సరాల క్రితం వృద్యాప్య పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే చనిపోయిన రెండు నెలల తర్వాత మంజూరు చేసారు. ఎంత వరకు బాధ్యతగా ఉన్నారు..మన నాయకులూ... ప్రభుత్వ అధికారులు. ఎవరైనా ఆలోచిస్తున్నారా మనము చేయాల్సిన పనులు ఏమిటి ఎవ్వరు ఏ బాధ్యత తీసుకోని పని చేయాలి. అందరు అమ్ముడు పోవడానికి సిద్ధంగా ఉంటే భవిష్యత్ తరాలవారికి ఏమి నేర్పిస్తున్నారు. మద్యం అమ్మడమే ప్రభుత్వ లక్ష్యం అయితే.. మద్యం తాగడమే మా లక్ష్యం అని ప్రజలు చేతులో చేయి వేస్తున్నారు. ప్రభుత్వ పథకాలు అనేవి నిరుపేదలకు, దారిద్య రేఖ కన్నా దిగువన ఉన్నవాళ్లకు.. ఒక కార్మికుడు, ఒక ఆటో నడిపేవాళ్లు, కూలిపని చేసేవాళ్ళు రోజు మద్యం తాగడానికే రెండువందల రూపాయలు ఖర్చుచేస్తున్నప్పుడు అతను నిరుపేద ఎందుకు అవుతాడు. ఎవరైనా ఆలోచిస్తున్నారా మనం ఎం చేస్తున్నాం, మన కుటుంబానికి ఎం నేర్పిస్తున్నాము. నిరుద్యోగులు ఏమైనా ఒక్క క్షణం ఆలోచిస్తున్నారా నాయకులూ చెప్పే మాయ మాటల మత్తులో, మద్యం మత్తులో జీవితాలను పణంగా పెడుతున్నారు. మిమ్మల్ని చదివించడానికి బానిసలుగా మరి ఒకపూట తింటూ మరో పూట ఉపవాసం ఉంటూ మీ తల్లిదండ్రుల ఆవేదన ఏమైనా మీకు జ్ఞాపకం ఉందా... చదువు అంటే ప్రభుత్వ ఉద్యోగమేనా మీ స్వంత తెలివి తేటలు లేవా ? మీరు ఏదయినా చిన్నదో పెద్దదో వ్యాపారం ప్రారంభించి నీతోటి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చి మార్చుకోలేవా ? మీలో ఆలోచన వస్తుంది అనే క్షణంలో మీ ఆలోచనను చంపివేసే నాయకుల మాటల మత్తులో ఉంటున్నారు.. ఉన్న ఇంటిని పడగొట్టి మంచి ఇల్లు కట్టాలి అని ఒక వ్యక్తి అనుకున్నాడు అనుకుందాం... చేసేపనులు పక్కన పెట్టి... పడగొట్టాలి.. కట్టాలి... అనే ఆలోచన...పడగొట్టాలి అంటే ఖర్చు... ఆ ఖర్చుకు ఇంట్లో



వస్తువులు ఒక్కొక్కటి అమ్మేస్తు వస్తున్నాడు.. పడగొట్టగా ఇల్లు కట్టుకోవడానికి బ్యాంకు నుంచి లోన్ తీసుకోని ఇల్లు కట్టాడు... కడుతూనే ఉన్నాడు... పూర్తీ ఎప్పటికి అవుతుందో చెప్పలేము. అంతలాగ ఉన్న వస్తువులు అన్ని అమ్మేశాడు... బ్యాంకు లోనే కట్టలేదు అని బ్యాంకు వాళ్ళు వచ్చి ఇల్లును జప్తు చేసుకున్నారు.. ఇప్పుడు అతను రోడ్ మీద ఉన్నాడు... అలానే ఉంది రాష్ట్రము పరిస్థితి... తరతరాల నుంచి ఉన్న భూములను అమ్మేసి సంక్షేమం పేరిట రెండు వేలు మూడు వేలు పంచుతూ తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతూ వెళున్నారు. తర్వాత ఏమిటి అనే ప్రశ్న నాయకులకు లేదు... ప్రజలకు అవసరమే లేదు.. ఎందుకంటే మనకు కావలసింది డబ్బులు, మద్యం మాత్రమే... ప్రభుత్వ అధికారులు మనకెందుకు నాయకులతో గొడవ అని ఎక్కడ సంతకాలు పెట్టమంటే అక్కడ పెడుతున్నారు.. ఎవ్వరు ఎం చేస్తున్నారో అనే ఆలోచన ఒక్కరికి కూడా లేదు.. మేధావులు అనుకునే వర్గం పూర్తిగా మౌన దీక్ష చేస్తుంది.. నిజంగా ప్రభుత్వం నిరుద్యోగులకు మంచి భవిష్యత్ ఉండాలి అనుకుంటే ప్రతి జిల్లాలో పది నుంచి ఇరవై ప్రభుత్వ రంగ సంస్థలను నిర్మించవచ్చు.. అలా చేస్తే నిరుద్యోగం ఉండదు.. ప్రభుత్వ ఆస్తులు పెరుగుతాయి.. కానీ అలా చేయరు.. అలా చేస్తే వాళ్లకు లాభం ఉండదు.. అమ్మితే లాభం గాని.. కష్టపడి నిర్మిస్తే లాభం రాదు కదా... నిర్మిస్తే సమాజం బాగుపడుతుంది.. సమాజం బాగుపడితే నాయకులూ చెప్పే అబద్దాలను గ్రహిస్తారు,, పత్రిక వాళ్లకు, ఎలక్ట్రానిక్ మీడియా వాళ్లకు కావలసింది రేటింగ్ మాత్రమే.. ప్రతి గ్రామంలో, పట్టణంలో అనేక రకాల సమస్యలు ఉన్నాయి.. తరాలు మారిన మారని ఒక్కేఒక్క స్లొగన్ భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశం... ఇంకో వెయ్యి సంవత్సరాల తర్వాత కూడా ఈ స్లొగన్ ఉంటుంది.. మంచి మార్పు కోరుకోని నాయకులు.., మంచి మార్పు రావాలి అని కోరుకోని ప్రజలు ఉన్నంత కాలం... భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశంగానే మిగిలిపోతుంది.. అభివృద్ధి చెందిన దేశంగా మాత్రం కాదు..

డా. వై. సంజీవ్ కుమార్,
ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్
సికింద్రాబాద్, 9393613555

# ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ఖూనీ చేస్తుంది

- జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

**జగిత్యాల అక్టోబర్ 27 (ప్రజామంటలు):** దేశ రాజకీయాలనే అపహాస్యం చేస్తూ, తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిర పరచాలనే కుట్రతో 400 కోట్లతో నలుగురు టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలుకు బీజేపీ పార్టీ నాయకులు నిస్సిగ్గుగా బేరసారాలు ఆడటంపై మండిపడుతూ జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొన్న జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి, పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ నారాయణ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మోడీ దేశ ప్రధాని లాగా కాకుండ వ్యాపార వేత్తల వ్యవహరిస్తున్నాడు అని అన్నారు. పచ్చని తెలంగాణ లో బీజేపీ చిచ్చు పెట్టాలని చూస్తుంది అన్నారు.

**'మౌనంగా మోసపోవడనికి మహారాష్ట్ర కాదు' "ఉద్యమాల గడ్డ, తెలంగాణ" అని అన్నారు.**

కేసిఆర్ నాయకత్వములో ఉన్న ఏ ఒక్క ఎమ్మెల్యే ను కోట్ల రూపాయలు మరియు పదవుల ఆశ చూపి కొనలేరు అన్నారు. తెలంగాణ ప్రజలను విచ్చిన్నం చేయాలనే బీజేపీ కుట్రలను తెలంగాణ సమాజం గమనిస్తున్నది అని అన్నారు. కేసిఆర్ నాయకత్వంలో బీజేపీ కుట్రలు సాగవన్నరు. గుజరాత్ గులాం లకు తెలంగాణ ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్తారు అని అన్నారు. స్వామీజీలు, పీఠాధిపతులు, ఆధ్యాత్మికవేత్తలంటే సమాజానికి నాలుగు మంచి విషయాలు చెప్పాల్సినవారు ఇలాంటి పనులు చేయడం సరియైనది కాదు అని అన్నారు. నాటికి, నేటికి, ఎప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ పాలననే శ్రీరామ రక్ష అని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ



సమాజం వాటిని తిప్పి కొడుతుందని వెల్లడించారు. 14 ఏండ్ల సుధీర్ఘ పోరాటం తర్వాత స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజల మనసును గెలుచుకున్నారని, మిగితా రాష్ట్రాల్లో మాదిరిగా ఇక్కడ బీజేపీ ఆకర్ష్ పని చేయదని, రానున్న రోజుల్లో కమలం పువ్వు వాడిపోవటం ఖాయమని చెప్పారు.

# తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఆటలు సాగవు

**జనగామ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని చౌరస్తా వద్ద, చిల్పూర్ మండలంలోని చిన్నపెండ్యాల ప్రధాన రహదారిపై, స్టేషన్ ఘణపూర్ నియోజకవర్గ కేంద్రంలోని బస్టాండ్ వద్ద మరియు జనగామ జిల్లా కేంద్రంలోని చౌరస్తా ఆవరణలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి బిజెపి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న జనగామ జిల్లా పరిషత్ చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ.... కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని విచ్చిన్నం చేసే కుట్రలో భాగంగా బీజేపీ కేంద్ర ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేస్తూ తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బ తీసిన బీజేపీ దిష్టిను బొమ్మ దహనం చేసి నిరసన చేయడం జరిగింది అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనేందుకు బారీ కుట్రకు తెరతీసిన బీజేపీ కుట్రలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, రాస్తారోకోలు, దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మున్సిపల్



చైర్మన్, జెడ్పీటీసీలు, ఎంపిపిలు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, జిల్లా కో ఆర్డినేటర్, మహిళ మండల అధ్యక్షురాలు, యుత్ నాయకులు, పార్టీ శ్రేణులు, మహిళ నాయకురాలు, సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




జగిత్యాల ఎస్.కె.ఎన్.ఆర్. డిగ్రీ కళాశాలలో బి. కామ్ పూర్తి చేసి, వివిధ విశ్వవిద్యాలయాలలో ఏం.కామ్. సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

### ప్రధాని మోడీ దిష్టిబొమ్మ

# దహనం చేసిన టిఆర్ఎస్ నాయకులు

**గొల్లపల్లి అక్టోబర్ 27 (ప్రజామంటలు):** టిఆర్ఎస్ చెందిన నలుగురు ఎమ్మెల్యేలు 400 కోట్లతో కొనుగోలు చేసి తెలంగాణ ప్రభుత్వాన్ని అస్తిర పరచాలని పిఎం నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు బిజెపి ఢిల్లీ పెద్దలు కుట్ర పండుతున్నారని



ఆరోపిస్తూ గొల్లపెల్లి మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వాన్ని కి నిరసన తెలిపారు జగిత్యాల –ధర్మారం ప్రధాన రహదారులపై మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట టిఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై ఆందోళన నిర్వహించారు ట్రాఫిక్ స్తంభించి వాహనాలు రాకపోకలు తీవ్ర అంతరయం ఏర్పడి ఈ సందర్భంగా పీఎం నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ శవయాత్ర నిర్వహించి కేంద్ర ప్రభుత్వ కుట్రలను తీవ్రంగా ఖండించారు. పీఎం నరేంద్ర మోడీ వైఖరి ప్రభుత్వ పెద్దల కుతంత్రాలకు వ్యతిరేకంగా టిఆర్ఎస్ పార్టీ అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ ప్రధాన అధ్యక్ష కార్యదర్శులు రమేష్ బాబు, పట్టణ అధ్యక్షుడు జలంధర్, యూత్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవీందర్, గొల్లపల్లి ఉపసర్పంచ్, వివిధ గ్రామాల స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రధాని దిష్టి బొమ్మ దహనం


**తరిగొప్పుల అక్టోబరు 27 (ప్రజామంటలు):** మునుగోడు ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీ టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేసి పార్టీలో



చేర్చుకునేందుకు బిజెపి అధిష్టానం ప్రయత్నించిన నేపథ్యంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిలీ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. అదేవిధంగా రాస్తారోకో నిర్వహించి ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దామెర ప్రభుదాస్, ఉప సర్పంచ్ అంకం శ్రీనినాసు, చిలువేరు లింగం, రాజేశ్వరు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

**ధర్మపురి అక్టోబర్ 27 (ప్రజామంటలు):** టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టే పేరిట జరిగిన డ్రామా వెనుక కథ స్క్రీన్ ప్లే డైరెక్షన్ అంతా ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని కానీ వాళ్ళు బీజేపీని బదనాం చేస్తున్నారు ఇందుకు నిరసనగా బీజేపీ



ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ ను అంబేద్కర్ విగ్రహం వద్ద దహనం చేయడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ.... మునుగోడు ఎలక్షన్స్ లో ఏ సర్వే చూసినా బీజేపీ గెలుస్తుంది అని తెలియగానే ఇలాంటి డ్రామాలకు తెర తీశారని అని అన్నారు. ఎమ్మెల్యేల ఫామ్ హౌస్ కి సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని బహిర్గతం చేయాలని ఈ విషయంలో సిబిఐ ఎంక్వైరీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పట్టణ అధ్యక్షులు సంగెపు గంగారం, బెజ్జారపు లవన్, పిల్లి శ్రీనివాస్, నలమాసు వైకుంఠం, ఆకుల శ్రీనివాస్. నరెడ్ల శంకర్, గాజు భాస్కర్, దివిటి శ్రీధర్, అప్పము మల్లేష్, కస్తూరి రాజన్న, మండలోజు సూరజ్, కాశెట్టి మహేష్, సర్గం వీరేశం, పల్లెర్ల సురేందర్, దుర్గం సుధాకర్, బండారి గణేష్, బాకీ అనిల్, దూడ జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

**కథలాపూర్ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** మండల కేంద్రానికి చెందిన ఐల్వర్ సావిత్రి అనే దళిత మహిళను ఇటీవల కులం పేరుతో దూషించిన కారణంగా బాధితురాలు పిర్యాదు మేరకు మెట్పల్లి డీఎస్పీ రవీందర్ రెడ్డి విచారణ



చెప్పట్టారు. గురువారం ఘటన జరిగిన ప్రదేశాన్ని సందర్శించారు. సాక్షులను, బాధితులను విచారించి పూర్తి స్థాయిలో వివరాలను సేకరించి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏఎస్సై అలీముద్దీన్, కానిస్టేబుల్ పురుషోత్తం, ఉపేందర్, సిబ్బంది ఉన్నారు.

# మోడీ దిష్టిబొమ్మ దహనం

**భీమదేవరపల్లి అక్టోబర్ 27 (ప్రజామంటలు):** టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు హుస్నాబాద్ శాసనసభ్యులు వి. సతీష్ కుమార్ ఆదేశానుసారం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో టిఆర్ఎస్



ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి బేరసారాలు చేసి అడ్డంగా దొరికిపోయిన "బీజేపీ (మోడీ)" దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డా. సుధీర్ కుమార్ హాజరయ్యారు. భీమదేవరపల్లి ఎంపీపీ జక్కుల అనిత- రమేష్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మర్పాటి మహేందర్ రెడ్డి, ముల్కనూర్ సర్పంచ్ కొమురయ్య, మాజీ జిల్లా కో.ఆప్షన్ మెంబర్ నవాబ్ పాషా, మాజీ ఎంపీపీ సంగ సంపత్, టిఆర్ఎస్ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు ఏనుగు సత్యవతి, సల్పాల తిరుపతి, ఎంపీటీసీలు బొల్లంపల్లి రమేష్, ఎంపీటీసీ అప్పని పద్మ- బిక్షపతి, ముల్కనూర్ టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు శనిగరపు సదానందం, మాడుగుల అశోక్, మ్యాక లాజరస్, కొత్తకొండ దేవస్థానం చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ అధ్యక్షులు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా ఒక పేద విద్యార్థి చదువుల బాధ్యత తీసుకున్న బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు పంజాల మనోజ్ కుమార్ గౌడ్

### పలువురు హర్షం

**హుజూరాబాద్ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** గురువారం హుజూరాబాద్ బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు పంజాల మనోజ్ కుమార్ గౌడ్ తన జన్మదినాన్ని




పురస్కరించుకొని నిరుపేద విద్యార్థికి చేయూత అందించి ఔదార్యం చాటుకున్నారు. పట్టణంలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న నవీన్ అనే ప్రతిభ గల నిరుపేద విద్యార్థి చదువుకయ్యే ఖర్చులన్నీ చదువు పూర్తి వరకు తానే భరిస్తానని హామీ ఇచ్చారు. నవీన్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా తల్లి సోని ప్రైవేట్ పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తూ చదివిస్తోంది. తండ్రి లేని విద్యార్థిని ఆదుకునేందుకు పంజాల మనోజ్ కుమార్ గౌడ్ ముందుకు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వేముల సత్యమూర్తికి పరామర్శ

**వరంగల్ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** శ్రీసత్య ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ చేర్మన్ వేముల సత్యమూర్తి పెద్ద అన్నయ్య కీ.శే. వేముల కుమారస్వామి ఇటీవల పరమపదించగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పూర్వ కార్పోరేటర్ దాస్యం విజయ్ భాస్కర్, కాకతీయ యూనివర్సిటీ విశ్రాంతి ప్రొఫెసర్, ప్రముఖ



రాజకీయ విశ్లేషకులు కూరపాటి వెంకటనారాయణ, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, ధీంబాయ్ టీవీ సీఈవో వేముల సదానందం నేతలు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. అంతకు ముందు దివంగత వేముల కుమారస్వామి చిత్రపటానికి పూలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. స్వర్గీయ వేముల కుమారస్వామి కి ముగ్గురు తమ్ముళ్ళు కాగా వేముల సత్యమూర్తి అందరికన్నా చిన్నవాడు.



బి.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కల్వకుంట్ల రామారావు ను కలిసిన జనగాం జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల

## బిజెపి, టీఆర్ఎస్ పార్టీల

# తోడుదొంగల దొంగ నాటకం

● **కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్**

**కోరుట్ల టౌన్ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** బిజెపి, టీఆరెఎస్ పార్టీల తోడు దొంగల దొంగ నాటకమని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలను వందల కోట్లతో ఎర వేసి బిజెపి పార్టీ వారు సంతలో పశువులను కొన్నట్టు బేరమాడుతున్నారని అధికార టిఆర్ఎస్ పార్టీ చెప్పుకోవడం సిగ్గుచేటు అని ఇది ముమ్మాటికి రాష్ట్ర ప్రజలను దృష్టి మరల్చటానికి అని ఎద్దేవా చేశారు. మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని తెలిసి టిఆర్ఎస్ బిజెపి కలిసి ఆడుతున్న నాటకమని విమర్శించాడు ఇట్టి నాటకాన్ని రక్తి కట్టించడం ద్వారా మునుగోడులో, అయితే బిజెపి లేదంటే టిఆర్ఎస్ పార్టీలలో ఎవరమొ ఒకరము లబ్ధి పొంది కాంగ్రెస్ పార్టీ గెలవకుండా



అడ్డుకుందామనే దుర్బుద్ధితో వేసిన ఎత్తుగడ అని ఇరు పార్టీలకు చెందిన తోడుదొంగలు కలిసి ఆడుతున్న దొంగ నాటకం అని విమర్శించారు. గతంలో ఎమ్మెల్సీ ఎలక్షన్లలో క్రాస్ ఓటింగుకు పాల్పడ్డాడన్న కారణంతో ఒక ఎమ్మెల్యేను ఆరు నెలలపాటు సస్పెన్షన్ లో ఉంచి తిరిగి అదే ఎమ్మెల్యేకు టికెట్ ఇచ్చి గెలిపించుకున్న చరిత్ర టిఆర్ఎస్ పార్టీదని వీరి చరిత్ర ప్రజలందరికీ తెలిసేనని గుర్తు చేశారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే సంఖ్యాబలం ఉన్నప్పటికీ ప్రతిపక్షాలకు చెందిన ఎమ్మెల్యేను కొనుగోలు చేసిన నీచ చరిత్ర అని అలాగే బిజెపి పార్టీ పలు రాష్ట్రాలలో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాలను కూల్చిన రక్తపు చరిత్ర అని గుర్తు చేశాడు దొందు దొందేనని అన్నారు. గల్లీలో కుస్తీ పట్టినట్టు నటించి ఢిల్లీలో అలింగనాలు చేసుకోవడం రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ అమలు చేస్తున్న పలు నల్ల చట్టాలకు ఎటువంటి సవరణలు సూచించకుండా ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన టిఆర్ఎస్ పార్టీ నేడు ఎలక్షన్ల ముందర నువ్వు కొట్టినట్టు చేయు నేను ఏడ్చినట్లు నటిస్తాననే చందంగా వ్యవహరిస్తుందని పాము బయట ఎన్ని మెలికలు తిరిగినప్పటికీ పుట్టలోకి వెళ్ళేటప్పుడు స్ట్రెయిట్ గానే వెళుతుందని అలాగే ఈ టీఆర్ఎస్ పార్టీ మన రాష్ట్రంలో బిజెపి పార్టీని విమర్శించి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లి వంతనాలు జరిపి ఇరువురికి లబ్ధి జరిగేలా ఒప్పందాలు చేసుకుంటున్నారని ప్రజలందరూ గుర్తించాలని కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# వార్డుల్లో సమస్యలు పరిష్కరించండి

● **సమావేశంలో గళమెత్తిన కౌన్సిలర్లు**

**జనగామ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** జనగామ పట్టణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం పోకల జమున అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చ చేశారు. 27 అంశాలలో 5వ నెంబర్ 8వ నెంబర్ వాయిదా వేశారు. ఎజెండాలోని 3 అంశాలలో ఒక ఎజెండా వాయిదా వేశారు. ఈ సమావేశంలో బిజెపి కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త మాట్లాడుతూ వార్డులో అభివృద్ధి పనులకు డబ్బులు లేవని చెప్పడంపై వార్డులకు సంబంధం లేని బిల్లులు పెట్టడం కనీసం అయితే అధికార పార్టీ పనులు జరిగినవి కానీ వార్డులో పనులు జరగడం లేదని అన్నారు. ఈ విషయంలో కౌన్సిలర్ పాండు, అనిత మధ్య వాగ్వాదం జరిగింది. పొడియం దగ్గర కూర్చున్న అనిత సభ్యులకు బిజెపి నుండి మద్దతు తెలపారు. కౌన్సిలర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ వార్డులో పనులు ఎంతవరకు వచ్చాయో ఎక్కడ ఎక్కడ ఏమి జరిగినా వివరాలను తెలపాలని అన్నారు. కౌన్సిలర్ దేవర నాగరాజు మాట్లాడుతూ ఎప్పుడు పనుల గురించి అడిగినా పైసలు లేవని చెప్తున్నారు ఎందుకోసం మీటింగ్ పిలుస్తున్నారు అని అడిగారు. కౌన్సిలర్ పాక రమ, నీల శ్రీజ మాట్లాడుతూ.... వార్డులో జరిగే పనులకు వేరే వారి పెత్తనం ఎందుకని వార్డులో రోడ్డు కోసం



ఎజెండాలో పొందపరిచిన అంశాలలో వార్డుకు ఉపయోగపడే అంశాలు పెట్టడం లేదని మనకు నిధులు కావాలంటే ఎమ్మెల్సీ ద్వారా ఎమ్మెల్యే ద్వారా ఎంపీ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు సేకరించాలని వాటికి సంబంధించిన ప్రణాళిక ఏర్పడి చేసుకొని వారి దగ్గర నుండి నిధులు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. నల్ల పనులు వెంటనే క్రమ భద్రికరించి కట్ ఆఫ్ అమౌంట్ పెట్టినచో నల్ల బిల్లులు కట్టడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని, గతంలో ఐదు సంవత్సరాలుగా నల్లాలు రాకపోవడం వల్ల బిల్లు కట్టడం లేదని, ఒకటే మార్గమని కటౌట్ అమౌంట్ ఇచ్చినట్లయితే నల్ల బిల్లులు చెల్లించానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రతినెల తప్పనిసరిగా బ్యాలెన్స్ షీట్ ఇవ్వాలని చాలామందికి పెన్షన్లు రాకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, పెన్షన్లు వచ్చే విధంగా చూడాలని, గతంలో ఎజెండాలో వార్డులకు శాంక్షన్ పనులు జరగడంలేదని వెంటనే పలు జరిగినట్టు చూడాలని భవిష్యత్తులో కొత్తగా ఎజెండాలో పెట్టకుండా పాత వాటిని పనులు జరిగిన తర్వాతనే కొత్తగా పనులు పెట్టాలని అన్నారు. దీనికి కౌన్సిల్ మొత్తం ఏకగ్రీవ ఆమోదించడం జరిగినది కౌన్సిలర్ జక్కుల అనిత మాట్లాడుతూ వార్డులో పనులు జరగడంలేదని, ఒకేసారి అధికార పార్టీకి మాకు పనులు శాంక్షన్ అమౌంట్ శాంక్షన్ అవుతుందని మధ్యలో స్థూపం కట్టడం సమంజసం కాదని వెంటనే తొలగించాలని కోరారు. కౌన్సిలర్ సమద్ మాట్లాడుతూ అమ్మ బావి ప్రాంతంలో గల వైన్ షాపులో రోడ్డుమీదికి వచ్చి నిర్వహిస్తున్నారని, దీనివలన మహిళలకు పిల్లలకు చాలా ఇబ్బందికరంగా ఉన్నదని, వెంటనే వైన్ షాప్ ను కంట్రోల్ చేయాలని కోరారు. కౌన్సిలర్ మంత్రి సుమలత మాట్లాడుతూ.... వార్డులో ఎన్ని సార్లు చెప్పినా ఏ పని కావడం లేదని కౌన్సిల్ వచ్చి ఉపయోగం ఏమున్నదని అన్నారు. కౌన్సిలర్ పెర్ని స్వరూప మాట్లాడుతూ.... వార్డులో పారిశుద్ధ్య పనులు కావడం లేదని, పార్కులో కూడా ఎటువంటి అభివృద్ధి జరగడం లేదని అన్నారు. రెండో వార్డ్ కౌన్సిలర్ అనిత మాట్లాడుతూ వార్డులో కరెంటు పోల్స్ లేకపోవడం వల్ల ఇబ్బంది అవుతుందని వెంటనే పోల్స్ మంజూరు చేయాలని కోరారు. కౌన్సిలర్ చందర్ మాట్లాడుతూ వార్డు లో గతంలో చెప్పిన పనులు ఇప్పటివరకు కూడా పూర్తి కాలేదని దయచేసి ఇప్పటికైనా వార్డులో పనులు జరిగినట్లు చూడగలరని కోరారు. అదే విధంగా కుక్కలు పందులు కోతులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వాటికి పరిష్కార మార్గం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మున్సిపాలిటీ, మున్సిపల్ వైస్ చైర్మన్, టిపిఒ సానిటరీ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

# ఇన్ఫెక్షన్ల నివారణకు ప్రత్యేక కార్యాచరణ

**గాంధీ సూపరింటెండెంట్ ప్రొ. రాజారావు**

**సికింద్రాబాద్ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రి లో ఇన్ ఫెక్షన్లను నివారించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయనున్నట్లు సూపరింటెండెంట్ రాజారావు పేర్కొన్నారు. గాంధీ ఇన్ ఫెక్షన్ కంట్రోల్ కమిటీ ఆధ్వర్యంలో టేకర్లకు నవంబరు 5వ తేది నుంచి విడతల వారీగా ఇన్ ఫెక్షన్ కంట్రోల్ పై ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. నవంబరు 3వ తేదిన మరోమారు సమావేశమై సలహాలు, సూచనలు స్వీకరించి తుది నిర్ణయాలు తీసుకుంటామన్నారు.

**యాంటిబయోటిక్ పాలసీ అమలు...**



ఆస్పత్రి పాలనయంత్రాంగం, ఆయా విభాగాల హెచ్.ఓ.డీ. లు, వైద్యులు, ఆర్.ఎం.ఓ. లతో గురువారం ఆస్పత్రి సెమినార్ హాలులో నిర్వహించిన సమీక్ష సమావేశపు వివరాలను మీడియాకు వెల్లడించారు. ఆపరేషన్ థియేటర్లు, ఐసీయులు, పోస్ట్ ఆపరేషన్, ఎమర్జెన్సీ, అవుట్‌పేషెంట్, సాధారణవార్డులతోపాటు ఆస్పత్రి ప్రాంగణంలో పలు రకాల ప్రమాదకరమైన వైరస్, బాక్టీరియాలు ఉంటాయని, ఇవి ఒకరినుంచి వేరొకరికి సంక్రమించకుండా నివారించేందుకు ప్రత్యేక మాన్యువల్‌ను రూపొందించామన్నరు. ముఖ్యంగా ఆపరేషన్ థియేటర్లు, పోస్ట్ ఆపరేషన్, స్టెప్ డౌన్ వార్డుల్లో ఇన్‌ఫెక్షన్లు సోకే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, స్టాండ్స్ ఆపరేషన్ ప్రొసీజర్ (ఎస్.ఓ.పీ ) తదితర అంశాలపై చార్ట్ లు ముద్రించి, వైద్యులు, వైద్యవిద్యార్థులు, రోగులు, రోగిసహాయకులు, సిబ్బందికి కనిపించే విధంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. వైద్యులు,పీజీలు, నర్సింగ్ స్టాఫ్, శానిటేషన్ వర్కర్లు, పేషెంట్ కేర్ వరల్డ్, నేషనల్ హెల్త్ ఆర్గనైజేషన్స్, ఐసీఎంఆర్ గైడ్ లైన్స్ ప్రకారం గాంధీఆస్పత్రిలో యాంటిబయోటిక్ పాలసీని ప్రవేశపెట్టనున్నట్లు సూపరింటెండెంట్ రాజారావు తెలిపారు. ప్రాంతాలు, వాతావరణ స్థితిగతులను బట్టి యాంటిబయోటిక్ ల పనితీరు మారిపోతుందని, చిన్న రుగ్మతలకు పెద్ద మోతాదులో యాంటిబయోటిక్స్ వినియోగించడంతో సైడ్ ఎఫెక్ట్స్ ప్రమాదం ఉందన్నారు. యాంటిబయోటిక్స్ వాడకంపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు అవగాహన కార్యక్రమాలను చేపడతామని, సంబంధిత వైద్య నిపుణులతో వైద్యులు, వైద్యవిద్యార్థులు, నర్సింగ్ సిబ్బందికి శిక్షణ అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ కమిటీ ప్రతినిధులు మైక్రోబయోలజీ హెచ్.ఓ.డీ, గాంధీ ఆసుపత్రి టీజీజీడీఏ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఎస్.రాజేశ్వరరావు, డా. నాగమణి, డిప్యూటీ శోభన్‌బాబు, ఆర్ఎంఓ%--%1 జయకృష్ణలతోపాటు ఆయా విభాగాల హెచ్.ఓ.డీ లు, హెడ్‌నర్సులు, ఆర్.ఎం.ఓ లు, ఆస్పత్రి పాలనయంత్రాంగ అధికారులు పాల్గొన్నారు.

## తల్లి మందలించినదని మనస్తాపంతో కూతురు ఆత్మహత్య.

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 27 (ప్రజామంటలు):** బండలింగాపూర్ గ్రామానికి చెందిన ఆవుల శైలజ (భర్త: రాజేందర్) లకు కొడుకు, ఒక కూతురు గలదు. బ్రతుకుదేరువు కోసం తన భర్త గల్ఫ్ దేశం వెళ్ళినాడు. తనకు తన కూతురైన ఆవుల రుచిత (తండ్రి: రాజేందర్), వయసు 17 సం. బండలింగాపూర్ గ్రామవాసి మెట్పల్లి నందు నరేంద్ర కాలేజ్ లో చదువుతున్నది. తేదీ 26-10- 22 నోములు ఉన్నందున కాలేజీకి వెళ్లలేదు. ఇంటిలో పూజ కార్యక్రమాల్లో సాయంత్రం వరకు పనిచేసి అన్నం తినక పోయేసరికి తన తల్లి సాయంత్రం అయింది. అన్నం తిన్నావా? అని అనగా నా ఇష్టం ఉన్నప్పుడు తింటా



అని అనగా ఇట్టి విషయము తన తల్లి తన ఆడపడుచులకు తెలుపగా నా పర్సనల్ విషయం వాళ్లకి ఎందుకు చెప్పినావని కోపంతో మనస్థాపం చెంది ఇంటిలో రూము లోపల గల ఫ్యాన్ కు చీరతో ఉరేసుకొని చనిపోయినది అని ఆమె తల్లి దరఖాస్తు ఇవ్వగా ఎస్.ఐ. ఉమా సాగర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## పోలీస్ అమరుల

# త్యాగాలు మరువలేనివి

**జగిత్యాల అక్టోబర్ 27 (ప్రజామంటలు):** శాంతి భద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని భారత్ సురక్ష సమితి నాయకులు అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా గురువారం పోలీస్ అమరుడు బిగ్యాని ప్రకాష్



విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అనంతరం భారత్ సురక్ష సమితి నాయకులు మాట్లాడుతూ సమాజ రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న పోలీసులను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. సంఘ విద్రోహశక్తులను, తీవ్రవాద కార్యకలాపాలను అణచివేయడంలో రాత్రనక పగలనక నిరంతరం కృషి చేస్తున్న పోలీసుల సేవలు మరువలేనివని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ నాయకులు ఏసిఎస్ రాజు, అక్కినపల్లి కాశీనాథం, సిరిపురం రాజలింగం, బోగ దేవరాజం, వేముల దేవరాజం, మల్లికార్జున్, నరేందుల శ్రీనివాస్, సింగం గంగాధర్, కొత్తకొండ బాలన్న, అంజన్న, సిరిపురం గంగారాం, దుబ్బరాజం, వనమాల సత్యనారాయణ పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి

# చెక్కు అందజేత

**చిగురుమామిడి అక్టోబర్ 27 (ప్రజామంటలు):** రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం పనిచేస్తున్నారని లంబాడిపల్లి టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చందబోయిన ఎల్లయ్య తెలిపారు. గురువారం లంబాడిపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల పోచవ్వ కు 20 వేల రూపాయల విలువ చేసే ముఖ్యమంత్రి



సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆదేశాల మేరకు వారి ఇంటికి వెళ్లి అందజేసినట్లు ఐలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ.... అర్హులైన ప్రతి ఒక్కరు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఐలయ్య కోరారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్న ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు ఐరెడ్డి అనంతరెడ్డి, నాగేల్లి రాజిరెడ్డి, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కాటం శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్యదర్శి చందబోయిన శ్రీనివాస్, నాయకపు బాపురెడ్డి,ఎస్సీ సెల్ కార్యదర్శి బొట్ల రమేష్, మంద లక్ష్మణ్, నాయకులు పచ్చిమట్ల చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల నిధుల మంజూరికై ఎంపీపీ చిలుక రవీందర్ వినతి

**చొప్పదండి అక్టోబర్ 27(ప్రజా మంటలు):** చొప్పదండి మండలంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులు చాలా కాలంగా పూర్తి అయి డబ్బులు చెల్లించక పెండింగ్లో ఉన్నందున, అలాగే మండలంలోని పలు సమస్యల గూర్చి రాష్ట్ర ప్రణాళిక కమిషన్ వైస్ చైర్మన్ బి. వినోద్ కుమార్ ని కలిసి చొప్పదండి ఎంపీపీ చిలుక రవీందర్ విన్నవించారు. స్పందించిన ప్రణాళిక సంఘ వైస్ చైర్మన్ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పెండింగ్లో ఉన్న పనుల బిల్లులు వెంటనే చెల్లించుటకు



తగు చర్యలు గైకొనాలని ఆదేశించారని, చొప్పదండి మున్సిపాలిటీ పట్టణంలో పెంచిన ఇంటి పన్నుల గూర్చి కూడా వినోద్ కుమార్ కి విన్నవించి సాధ్యమైనంతవరకు కొత్త మున్సిపాలిటీలలో పన్నులను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కోరారు. దీనికి స్పందించిన వినోద్ కుమార్ సాధ్యమైనంతవరకు తగ్గించేందుకు కృషి చేస్తానని తెలిపారని ఎంపీపీ తెలిపారు.

# గల్ఫ్ కార్మిక హక్కుల ఉద్యమకారులకు దక్కిన గౌరవం

### భారత్ జోడో యాత్రకు ప్రత్యేక ఆహ్వానం

**మక్తల్ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** ప్రత్యేక ఆహ్వానం మేరకు మక్తల్ లో గురువారం (27.10.2022) పున:ప్రారంభమైన రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లో పాల్గొనడానికి పౌర సమాజ సంస్థల ప్రతినిధులతో పాటు, గల్ఫ్ వలస కార్మిక హక్కుల ఉద్యమకారులు స్వదేశ్ పరికిపండ్ల, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఉమ్మడి నాగరాజు పాల్గొన్నారు. భారత్ జోడో యాత్రలో ఉదయం నడక



ముగిసిన తర్వాత మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ మండలం బొందల్‌కుంట తాత్కాలిక శిబిరంలో 'యాత్రీస్' ఇతర ప్రముఖులకు వసతి ఏర్పాటు చేశారు. శిబిరంలో మధ్యాహ్న భోజనం సందర్భంగా కొందరు సహ యాత్రికులతో గల్ఫ్ కార్మిక నాయకులు ముచ్చటించారు. రాజ్యసభ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి (కమ్యూనికేషన్స్) జైరాం రమేష్‌జీ తెలంగాణ శాసన సభలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నాయకుడు మల్లు భట్టి విక్రమార్కజీ మాజీ ఎంపీలు మధు యాష్కీజీ పొన్నం ప్రభాకర్‌జీ సామాజిక ఉద్యమకారిణి సజయ కాకరాలజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావుజీ మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి లను గల్ఫ్ జెఏసి నాయకులు స్వదేశ్ పరికిపండ్ల, సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు కలిశారు. గల్ఫ్ కార్మికుల సమస్యలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్ళడానికి, ప్రపంచానికి చాటి చెప్పడానికి ఈ పాదయాత్ర ద్వారా తమకు ఒక అవకాశం లభించిందని సింగిరెడ్డి నరేష్ రెడ్డి తెలిపారు. గల్ఫ్ కార్మిక నాయకుల రెండవ బృందం నవంబర్ 1 నుండి యాత్రలో పాల్గొంటుందని ఆయన తెలిపారు.

### జెసి ఆధ్వర్యంలో పెంబర్తి స్వాగత తోరణం వద్ద

# జనగామ జిల్లాకి దిష్టి తీస్తాం కార్యక్రమం

**జనగామ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** జనగామ జిల్లా జెఏసి అధ్వర్యంలో పెంబర్తి స్వాగత తోరణం వద్ద జనగామ జిల్లాకి దిష్టి తీస్తాం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెఏసి కన్వీనర్ మంగళంపల్లి రాజు



మాట్లాడుతూ జనగామ అభివృద్ధి కావాలంటే జిల్లా ఏర్పాటే పరిష్కారం అని ఉద్యమం చేసి సాధించిన "జనగామ జిల్లా" కి ఇప్పుడు నిర్లక్ష్యం అనే దయ్యం పట్టిందని జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలకు, మంత్రులకు, ఎం.ఎల్.సి లకు, అధికారులకు జనగామ జిల్లాని అభివృద్ధి చేయాలన్న ఆలోచనే లేకుండా పోయిందని, వారికీ దయ్యం పట్టిందని అనిపిస్తుందని, జనగామ జిల్లా అభివృద్ధి కోసం పని చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంద్భంగా జెఏసి నాయకులు తుంగ కౌశిక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి జనగామ అభివృద్ధి పైన దృష్టి వుండదు ఖాళీ స్థలాలు ఎక్కడ ఉన్నాయన్న విషయంపై ఎక్కువ దృష్టి ఉంటుందని విమర్శించారు. జెఏసి నాయకులు వెంపటి అజయ్ మాట్లాడుతూ జనగామ జిల్లా బోర్డు పెట్టే స్తోమత కలెక్టర్ కి లేకుంటే జెఏసి నాయకులను పెట్టమంటే పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జరసం అధ్యక్షులు సోమనరసింహచారి, అరుణ్, కుమార్, రాజు, ప్రమోద్ పాల్గొన్నారు.

### హరితహారం మొక్కల

# పెంపకంలో నత్తనడక

**సైదాపూర్ అక్టోబర్ 27(ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండల గుజ్జులపల్లె గ్రామంలో, హరితహార కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రం, పల్లె పల్లెల్లో పచ్చదనం, పరిశుభ్రత. కార్యచరణ ప్రతిష్టాత్మకంగా చేపట్టినది. కొన్ని గ్రామాలలో హరితహారం



కార్యచరణ నత్త నడక ధోరణిని వ్యవహరిస్తున్న గ్రామపంచాయతీలు. గొడిశాల నుంచి గుజ్జుల పల్లె వెళ్లే దారిలో, హరితహారం కార్యక్రమాన్ని గుజ్జులపల్లె గ్రామపంచాయతీ మొక్కల పెంపకం ద్వారా పలు రకాల మొక్కలను పెంచడం జరుగుతుంది. వాటిలో కొన్ని మొక్కలకి సరిగ్గా నీరు అందక కొన్ని మొక్కలు ఎండిపోతున్నాయి, హరితహారం మొక్కల పెంపకంలో కొన్ని గ్రామాల్లో కూడా నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారు. గ్రామస్తులు పచ్చదనం పరిశుభ్రతను, కోరుకుంటున్నాను, ఇటువంటి సమయంలో హరితహారం పేరుతో మొక్కలను పెంచి పెద్దదేసి పల్లెల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని గ్రామాల్లోకి తీసుకువచ్చింది. మొక్కలు పెంచడం విషయంలో గ్రామ పంచాయతీలు నిర్లక్ష్య ధోరణిని వ్యవహరిస్తున్నారు.

# తెలంగాణలో బీజేపీ భూస్థాపితం

● జడ్పీటీసీ శ్రీరామ్ శ్యామ్

**జమ్మికుంట అక్టోబర్ 27 (ప్రజామంటలు):** జమ్మికుంట పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద గురువారం జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ ను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి నాయకులు ఆపరేషన్ ఆకర్ష్ ద్వారా నలుగురు తెరాస ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడంలోకుట్ర భగ్నమైనందుకు టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు నిజమైన ఉద్యమకారులను వారు కొనియాడారు. బిజెపి పార్టీ ఇతర రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కూల్చినట్టుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా అదే విధంగా కుట్ర పన్నారు కానీ వారికి భంగపాటు జరిగిందని వారు ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని వారు కొనియాడారు బిజెపి పార్టీ తెలంగాణలో భూస్థాపితం కావడం ఖాయమని వారు గుర్తు చేశారు. మునుగోడు ఎన్నికల్లో ఓడిపోతున్నా మన భయంతో చిల్లర రాజకీయాలు బిజెపి చేస్తుందని వారు గుర్తు చేశారు. బిజెపి పార్టీ మత పార్టీగా ప్రజలలో గుర్తింపు పొందిందని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీకి చోటు లేదని వారు హెచ్చరించారు. రాబోయే ఎన్నికలలో కూడా మూడోసారి విజయం సాధించి తెలంగాణ రాష్ట్రంలో గులాబీ జెండా ఎగురవేస్తుందని గుర్తు చేశారు. బిజెపి పార్టీ భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని కూని చేయాలని కుటిల నీతి కుతంత్రాలతో ఆలోచిస్తుంది. కానీ వారి ఆటలు తెలంగాణ రాష్ట్రంలో జరగదని హెచ్చరించారు. ప్రజాస్వామ్య బద్ధంగా పాలన చేయకుంటే ఇతర రాష్ట్రాల్లో కూడా బిజెపి పార్టీ భూస్థాపితం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వార్డ్ కౌన్సిలర్లు



రావికంటి రాజు మేడిపల్లి రవి, ఎంపిటిసి రాజారావు, కో ఆప్షన్ రఫీ టిఆర్ఎస్ పార్టీ నాయకులు మైస మహేందర్, కొమ్ము నరేష్ ముద్రగడ నవీన్, గజ్జల క్రాంతి కుమార్, అనిల్, రమేష్ ,సురేష్ సాయి తేజ, రోహిత్, కౌశిక్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల సభ్యుల 'కల' లను సాకారం చేయండి

జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మానిక్ రెడ్డి ఉద్బోధ

**కథలాపూర్ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** మండలంలోని మహిళా సంఘాల సభ్యుల "కల"లను వచ్చే ఐదు సంవత్సరాలలో సాకారం చేయడానికి కృషి చేయాలని జగిత్యాల జిల్లా ఇన్స్టిట్యూషనల్ బిల్డింగ్- బ్యాంకు లింకేజీ (ఐబి - బిఎల్), ప్రాజెక్టు మేనేజర్ మాణిక్ రెడ్డి మహిళా సంఘాల వి ఓ ఏ లకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని స్వశక్తి మహిళా సంఘాల భవనంలో సెర్ప్ ఆధ్వర్యంలో ప్రారంభమైన "గ్రామ సంఘాల విజన్ తయారీ" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళా సంఘాల పిల్లలకు ఉద్యోగ అవకాశాలు లభించడానికి, సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండటానికి,పేదరికాన్ని తొలగించటానికి కలలు కనాలని,ఆ కలలను సాకారం చూసుకోవాలని అన్నారు. అందుకోసం తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రానున్న ఐదు సంవత్సరాల్లో గ్రామ సంఘాల సభ్యుల కలలను సాకారం చేయడానికి సంఘ సభ్యులంతా "గ్రామ సంఘాల విజన్ తయారీ"లో నిమగ్నం అవ్వాలని మహిళలకు పిలుపునిచ్చారు. విద్య, వైద్య, ఆరోగ్య,రాజకీయా,ఆర్థిక,ఉపాధి తదితర అన్ని రంగాల్లో మహిళా సంఘాల సభ్యులు ముందుండాలన్నారు. అందు కోసం ప్రతీ ఒక మహిళ మండల విజన్ సమాఖ్య తయారీలో విధిగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళా సంఘాల సభ్యులకు రుణాలను అందించటానికి మరియు మహిళా సంఘాలకు మంజూరు చేసే రుణాన్ని 20 లక్షల రూపాయల నుంచి 50 లక్షల రూపాయలకు పెంచాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. మహిళా సంఘాలకు రుణాల లింకేజీ, రుణాల వసూళ్లు, చెల్లింపులు తదితర అంశాల్లో సక్రమంగా ఉండాలని, అప్పుడే మహిళలకు, మహిళా సంఘాలకు మంచి గుర్తింపు లభిస్తుందని మానిక్ రెడ్డి



స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఎం. ఫోరం వెంకటేష్, డి.పి.ఎం.ఎస్. ఎస్. వనజ, ఈ.పి.ఎం నరహరి, సి.బి. ఓ ఆడిటర్ దాస్, సి.సి. లు అంజయ్య, విజయ నిర్మల, అశోక్, రమేష్, 33 గ్రామ సంఘాల వి.ఓ.ఏ లు, అధ్యక్షురాలు హాజరయ్యారు.

# ఘనంగా యమద్వితీయ వేడుకలు

(రామ కిష్టయ్య సంగన భట్ల)

**ధర్మపురి అక్టోబర్ 27 (ప్రజామంటలు):** ప్రాచీన సాంప్రదాయాలకు నెలవైన ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురిలో యమ ద్వితీయ పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. యమ ద్వితీయ సందర్భంగా మహా అభిషేక ఆయుష్యసూక్తం, యమ సూక్తమంత్రం,. పురుష సూక్తం ప్రత్యేక పూజాదికాలను, అనంతరం జ్వరహార స్తోత్రము, ఆయుష్య హెూమం, రోగ నివారణ సూర్యములచే పంచామృత అభిషేక యమాష్టక పఠనం, హారతి, మంత్రపుష్ప, తీర్ధ ప్రసాద వితరణాది ప్రత్యేక కార్యక్రమాలను దేవస్థానం పక్షాన నిర్వహించారు. దేవస్థానం ఎసి, ఈఓ శ్రీనివాస్, పునరుద్ధరణ కమిటీ సభ్యుల మార్గదర్శకత్వంలో, ఆస్థాన వేదపండితులు బొజ్జా రమేశ్ శర్మ, ముత్యాల శర్మ, అర్చక పౌరోహితులు బొజ్జా రాజ గోపాల్, వంశీ, కళ్యాణ్, ప్రదీప్, ఆధ్వర్యంలో ఆకాల మృత్యు రాహిత్యానికి, దీర్ఘ ఆయువుకై ప్రత్యేకంగా గోత్రనామాదులతో ఆయుష్యసూక్త యుక్త పూజలను నిర్వహించగా, పవిత్ర గోదావరి నదిలో ఉదయాత్పూర్వం నుండి మంగళ స్నానాలు ఆచరించిన భక్తులు విశేష పూజాధి కాలలో పాల్గొని తరించారు. అపమృత్యు, పీడా నివారణకై యమ గండా దీపానికి దీనికి నూనె పోసుకున్నారు.

**సంప్రదాయాచరణ:**

శార్తీక శుక్ల విదియను "కాంతి ద్వితీయ, పుష్ప ద్వితీయ, యమ ద్వితీయ, అని పిలుస్తారు. క్షేత్రంలోని స్థానికులు వంశ



పారంపర్య సాంప్రదాయాచరణలో భాగంగా ఏడాదికో మారు అరుచెందే భగినీ హస్త భోజనానికి విశేష ప్రాధాన్యతచ్చే క్రమంలో ఈ సందర్భంగా సోదరులు, తోబుట్టువుల ఇళ్ళకు ఆహ్వానింపబడి, కానుకలను స్వీకరించి పండగ జరుపుకున్నారు.

### శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# విద్యార్థులకు రాగి జావ వితరణ

**చిగురుమామిడి అక్టోబర్ 27 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రాగి జావ వితరణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. రేవతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, ఎంపీపీ కొత్త వినీత, జెడ్పిటిసి గీకురు రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నిరుపేద విద్యార్థుల ఆరోగ్యం కోసం శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే ఉన్నత చదువులు చదివి, అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారని అన్నారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రేవతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో స్థానిక సర్పంచ్ మూర్తి రమేష్, చిగురుమామిడి సహకార సంఘం చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏఈ కృష్ణమూర్తి, శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్ కన్నం రమేష్, రాజన్న సిరిసిల్ల జిల్లా డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ వంతడుపుల ఆంజనేయులు, వార్డ్ సభ్యులు సభ్యులు వంతడుపుల దిలీప్ కుమార్, కంది తిరుపతిరెడ్డి, సుందరగిరి, ఇప్పలపల్లి ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బోజనపల్లి సత్యనారాయణ, గంప చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, సిఆర్పిలు,





పాఠశాల సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వరంగల్ కమిషనరేట్ పరిధిలో సిపి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

**హన్మకొండ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** జిల్లాలో పోలీసు అమరవీరుల సంస్మరణార్థం పోలీసు హెడ్ క్వార్టర్స్ నుండి గ్రేటర్ వరంగల్ మున్సిపల్



కార్పొరేషన్ కార్యాలయం వరకు సైకిల్ ర్యాలీ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి ఆధ్వర్యంలో పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కమిషనర్ మాట్లాడుతూ.... పోలీస్ అమరవీరుల త్యాగాలు, సేవలను ప్రజల దృష్టికి తీసుకుపోవాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### సైబర్ నేరాలపై 'షీ టీం' బృందాల అవగాహన సదస్సులు

మోసానికి గురైతే తక్షణమే 1930 కి కాల్ చేయండి

**జగిత్యాల అక్టోబర్ 27 (ప్రజామంటలు):** జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆదేశాల మేరకు షీ టీం బృందాలు జిల్లాలోని వివిధ కళాశాలలో మరియు బస్టాండ్ లో సైబర్ నేరాలు షీ టీం పనితీరుపై ప్రజలకు మరియు విద్యార్థులకు



అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ మోసానికి గురైనప్పుడు తక్షణమే 1930 కి కాల్ చేయాలని సూచించారు. జిల్లాలో మహిళలు హక్కులు, రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 7330711080 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న హాట్ స్పాట్ ప్రాంతాల్లో మఫ్టీలో పోలీస్ నిఘా ఉంచి అమ్మాయిలను,స్త్రీలను ఎవరు వేదించకుండా ,ఒకవేళ ఎవరైనా వేదించినట్లైతే వారిని తక్షణమే పట్టుకొని వారికీ కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ చేసి,కేసు నమోదుచేసి వారి పై చర్యలు తీసుకుంటుంటామని అన్నారు. అదే విధంగా షీ టీం పని విధానం, పోక్సో ఆక్ట్, ఈవిటిజింగ్, ర్యాగింగ్, సైబర్ క్రైమ్స్, పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ వాలీబెగ్, మహిళా కానిస్టేబుల్స్ సౌజన్య, పూజిత విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### హుజూరాబాద్ లో

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**హుజూరాబాద్ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** మునుగోడు బై ఎలక్షన్ల సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే ప్రయత్నం చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసిస్తూ అంబేద్కర్ చౌర స్తాలో హుజూరాబాద్ మున్సి పల్ చైర్ పర్సన్ గందే రాధిక శ్రీనివాస్ ఆధ్వర్యం లో దిష్టిబొమ్మ దగ్ధం చేసి



నల్ల జెండాలతో నిరసన తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ తె రా స పార్టీ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్. కొండల్ రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కొత్త గ్రామ రెవెన్యు అధికారులకు అవగాహన సదస్సు


**జగిత్యాల అక్టోబర్ 27 (ప్రజా మంటలు):** కొత్తగా విధులలో చేరిన జూనియర్ అసిస్టెంట్ల (గ్రామ రెవెన్యు అధికారులు) కు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరములో జిల్లా కలెక్టర్ జి. రవి శిక్షణ కార్యక్రమము ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ జి. రవి మాట్లాడుతూ, ఇటీవల మునిసిపల్ డిపార్ట్మెంట్ విధులలో చేరిన జూనియర్ అసిస్టెంట్లు తెలంగాణ మునిసిపాలిటి చట్టం-2019 ను క్షుణ్ణంగా అవగాహన




చేసుకొని, తదనుగునముగా విధులు నిర్వహించాలని, శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాలు తమ తమ రోజు వారి విధులలో ఉపయోగపడగలవని తెలిపారు. శిక్షణ కార్యక్రమములో, మునిసిపల్ శాఖ చేపట్టే కార్యక్రమములు, పట్టణ ప్రగతి కార్యక్రమము, విధుల నిర్వాహణ, ఉద్దేశ్యము, తెలంగాణకు హరితాహారము, నర్సరీల నిర్వాహణ, మొక్కలు నాటు విధానము, స్వచ్ఛ భారత్ విభాగములో పరిశుభ్రత, ప్రజా మరుగుదొడ్ల నిర్వాహణ, పారిశుద్ధ్య విభాగములో రోజు వారి పారిశుద్ధ్య పనులు, రోడ్లు మరియు వీధులలో క్లీనింగ్, చెత్త సేకరణ, తడి చెత్త పొడి చెత్త సేకరణ, సేంద్రీయ ఎరువు తయారు, పొడి చెత్త కేంద్రము నిర్వాహణ తదితర అంశాలలో అవగాహన కల్పించారు.

### వైద్యులు, వైద్య సిబ్బంది పని చేయకుంటే చర్యలు

**మెట్ పల్లి అక్టోబర్ 27 (ప్రజామంటలు) :** వైద్య విధాన పరిషత్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేసే డాక్టర్లు, వైద్య సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించకుంటే లిఖిత పూర్వకంగా ఆధారాలతో ఫిర్యాదు చేస్తే వారిపై



శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన మెట్పల్లి పట్టణంలోని సామాజిక వైద్యశాలను తనిఖీ చేసి సూచనలు లిచ్చారు. ఆపరేషన్ థియేటర్, రోగుల వార్డు, ఐసీయూను పరిశీలించారు. రోగులతో స్వయంగా మాట్లాడి వార్డులో తిరుగుతూ వైద్య సేవలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక భవనం పాతది కావడంతో పెచ్చులు ఊడుతున్నాయని కొత్త భవన నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు ప్రతిపాదనలు పంపారని రూ.7.50కోట్లు మంజూరయ్యారని తెలిపారు. కొత్త ఆసుపత్రి నిర్మాణ భవనం పూర్తయితే ప్రజలకు కార్పోరేట్ తరహా వైద్య సేవలను అందిస్తామన్నారు. విలేకర్ల సమావేశంలో డాక్టర్ సాజీద్, అమరేశ్వర్, తదితరులు ఉన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com